

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లాసంపుటి : 11 సంచిక : 249 మంగళవారం 08 సెప్టెంబర్ 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar




# సైబర్ నేరాలపై పోలీసుల యుద్ధం

**“సైబర్ గార్డ్”తో 24X7 అలర్ట్**

**కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఐ4సీ తరహాలో స్టేట్ సైబర్ క్రైం కోఆర్డినేషన్ సెంటర్**

**259 మందితో టీం, ఐజీ స్థాయి అధికారి నేతృత్వం**

**సిద్ధం చేస్తున్న పోలీసు శాఖ**

**అమరావతి**

సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా స్టేట్ సైబర్ క్రైం కోఆర్డినేషన్ సెంటర్ (ఎస్4సీ)ను రాష్ట్ర పోలీసు శాఖ ఏర్పాటు చేస్తోంది. ఈ విభాగానికి ‘సైబర్ గార్డ్’ అని పేరు పెట్టారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇండియన్ సైబర్ క్రైం కోఆర్డినేషన్ సెంటర్ (ఐ4సీ) తరహాలో దీన్ని తీర్చిదిద్దుతున్నారు. విజయవాడ-గుంటూరు మార్గంలో కాజ టోల్‌ప్లాజా సమీపంలోని ప్రభల టెక్‌పార్క్‌లో రూ.10.77 కోట్లతో దీన్ని నెలకొల్పుతున్నారు. 259 మందితో పనిచేయనున్న ఈ విభాగానికి ఐజీ స్థాయి అధికారి నేతృత్వం వహిస్తారు.

సైబర్ నేరాల దర్యాప్తు, డిజిటల్ ఫోరెన్సిక్, సైబర్ ఇంటెలిజెన్స్, సైబర్ దాడుల ముప్పు పర్యవేక్షణ, వివిధ శాఖలతో కలిసి సమన్వయంతో కూడిన ప్రతిస్పందన సహా పలు కీలక విధులను ‘సైబర్ గార్డ్’ నిర్వహించనుంది. ఇందుకోసం ప్రత్యేక దర్యాప్తు పరికరాలు, డిజిటల్ ఫోరెన్సిక్ టూల్స్, సైబర్ ఇంటెలిజన్స్ ప్లాట్‌ఫాంలు, సాఫ్ట్‌వేర్‌లను సమకూరుస్తున్నారు. పోలీసు అధికారులు, సిబ్బందే కాకుండా సాంకేతిక నిపుణులు, సైబర్ ఎనలిస్ట్‌లు, డిజిటల్ ఫోరెన్సిక్ సిబ్బంది, బ్యాంక్, టెలికాం సంస్థల తరఫున వాటి సమన్వయకర్తలు, 24 గంటలూ పనిచేసే టోల్‌ఫ్రీ నంబర్ 1930కు వచ్చే కాల్స్‌ను విశ్లేషించే సిబ్బంది ఇలా వివిధ విభాగాల సమాహారంగా సైబర్ గార్డ్ పనిచేయనుంది. త్వరలో అందుబాటులోకి రానున్న ఈ కేంద్రం ప్రత్యేకతలివీ. ఐపీ చిరునామాలు, బ్యాంక్ ఖాతాలు, టవర్ లొకేషన్‌లను ట్రాకింగ్ చేస్తారు. ఇతర మార్గాల ద్వారా నేరగాళ్ల ఉనికి, అక్రమ కార్యకలాపాలు నిర్వహిస్తున్న స్థావరాలను గుర్తించి, దాడులు నిర్వహిస్తారు. ఐపీ చిరునామాలు, సర్వర్ లాగ్స్, ట్రాన్సాక్షన్ ఐడీలు, నెట్‌వర్క్ రికార్డులను సేకరించి భద్రపరుస్తారు. డిజిటల్ ఆధారాలు సేకరించి నేరగాళ్లకు శిక్షలు పడేలా చూస్తారు. సామాజిక మాధ్యమాలు, వెబ్‌సైట్‌లు, ఫోరంలలోని బహిరంగ - మిగతా3లో

# తాగునీటి కష్టాలకు చెక్




**తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం**

**రూ.2,370 కోట్లతో జలధార ప్రాజెక్టు పనులపై పవన్ దిశానిర్దేశం**

**తాగునీటి ఎద్దడి అధికంగా ఉన్న ప్రాంతాల్లో నీటి ప్రాజెక్టుల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాలు**

**పవన్ కల్యాణ్ పర్యవేక్షణలో వేగంగా కొనసాగుతున్న ప్రాజెక్టు పనులు**



### కీలక ప్రతిపాదనలకు

# రక్షణ శాఖ పచ్చజెండా

- రూ.1.10 లక్షల కోట్లతో ఆయుధాలు, సైనిక పరికరాల కొనుగోళ్లు
- రూ. 1.10 లక్షల కోట్ల విలువైన ఆయుధ సంపత్తి కొనుగోళ్ల ప్రతిపాదనలకు ఆమోదముద్ర
- ఎయిర్ రూట్ సర్వైలెన్స్ రాడార్ల స్థానంలో ఈ అత్యాధునిక ఆరుద్ర రాడార్లు
- అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్టర్ల కొనుగోలుకు డీఏసీ ఆమోదం

# కార్యకర్తలే పార్టీకి బలం

- వారిని ఉన్నతస్థాయికి తీసుకురండి
- లీడర్‌షిప్ కాంక్లేవ్‌లో చంద్రబాబు
- కార్యకర్తలను రాజకీయంగా, ఆర్థికంగా బలోపేతం చేయాలని ఎమ్మెల్యేలకు సీఎం సూచన
- సమస్యల పరిష్కారంలో మంత్రులు పూర్తి బాధ్యత వహించాలని స్పష్టీకరణ
- స్వర్ణాంధ్ర విజన్-2047ను క్షేత్రస్థాయిలో అమలు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని పిలుపు
- ఆర్థిక ఇబ్బందులున్నా ప్రతి నియోజకవర్గానికి రూ.1 కోటి కేటాయింపు



**అమరావతి**

తెలుగుదేశం పార్టీ నిర్వహించిన లీడర్‌షిప్ కాంక్లేవ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ ఎమ్మెల్యేలు, నేతలకు కీలక దిశానిర్దేశం చేశారు. కార్యకర్తల రాజకీయ, ఆర్థిక సాధికారతకు కృషి చేయాలని, అదే సమయంలో స్వర్ణాంధ్ర విజన్-2047ను క్షేత్రస్థాయిలో అమలు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని స్పష్టం చేశారు. కార్యకర్త బలంగా ఉంటేనే పార్టీ బలంగా ఉంటుందని, వారిని నిరాశకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలదేనని ఆయన ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. “టీడీపీ కార్యకర్త హుషారుగా ఉంటే గెలుపును ఎవరూ ఆపలేరు. కార్యకర్తల్లో చాలా మంది పేదవారు ఉన్నారు. ప్రభుత్వ పథకాల ఫలాలు వారికి అందేలా చూడాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో బాగా పనిచేసిన వారికి, అక్కడి పరిస్థితులను బట్టి టికెట్లు కేటాయిస్తాం. వారు వ్యాపారాలు చేసుకుని అభివృద్ధి చెందేలా ఎమ్మెల్యేలు ప్రోత్సాహం, మార్గనిర్దేశం అందించాలి. ప్రజలు మెచ్చే విధంగా కార్యకర్తలకు న్యాయం చేస్తాం” అని హామీ ఇచ్చారు. జిల్లాల్లో, నియోజకవర్గాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించే బాధ్యతను మంత్రులు తీసుకోవాలని, లేనిపక్షంలో వారే జవాబుదారీగా ఉండాల్సి వస్తుందని - మిగతా3లో



### ప్రైవేటు రంగానికి

# ప్రోత్సాహం

- ఇస్రో ఒక్కటే అది చేయలేదు
- కచ్చితంగా ప్రైవేటు భాగస్వామ్యం అవసరం
- భారత అంతరిక్ష రంగాన్ని విస్తరించడంలో పరిశ్రమల పాత్ర పెరగాలి
- ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ కీలక వ్యాఖ్యలు

## ప్రభుత్వం ‘అంకెల గారడీ’తో బిజీగా ఉంది

- ద్రవ్యోల్బణం పండుగల ఆనందాన్ని దెబ్బతీస్తోంది : కాంగ్రెస్
- మోదీ ప్రభుత్వం ప్రతి వారం ద్రవ్యోల్బణంతో ప్రజల జేబులు కొడుతోందని జైరాం రమేశ్ ఫైర్



# స్వర్ణభారత్ ట్రస్ట్ 25 ఏళ్లుగా సేవలు అందించడం అభినందనీయం



- యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్
- వెంకటాచలంలో స్వర్ణభారత్ ట్రస్ట్ రజతోత్సవం
- ముఖ్య అతిథిగా పాల్గొన్న యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్
- వేడుకలకు హాజరైన వెంకయ్యనాయుడు, మంత్రులు నారాయణ, సత్యకుమార్

**అమరావతి**

స్వర్ణభారత్ ట్రస్ట్ పేదపిల్లలకు విద్యాబుద్ధులు నేర్పిస్తోందని ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పేర్కొన్నారు. వారి కోసం అన్ని రకాల వసతులూ కల్పిస్తోందని చెప్పారు. పేదపిల్లలకు చదువు చెప్పడం అనేది గొప్ప సమాజ సేవన్నారు. యువతకు వివిధ రంగాల్లో శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తున్నారని వివరించారు. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వెంకటాచలంలోని స్వర్ణభారత్ ట్రస్ట్ రజతోత్సవంలో ఆయన ముఖ్య - మిగతా3లో

# స్వర్ణభారత్ ట్రస్ట్ 25 ఏళ్లుగా సేవలు అందించడం అభినందనీయం

-మొదటిపేజీ తరువాయి

అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రసంగంలో భాగంగా అందరికీ వందనం అంటూ యోగి తెలుగులో మాట్లాడి సభికుల్లో ఉత్సాహం నింపారు. 'కరోనా మహమ్మారి వల్ల అనేకమంది తల్లిదండ్రులు చనిపోయారు. అనాథ పిల్లలకు యూపీలో అటల్ ఆవాస్ విద్యాలయ్‌లో ఉచిత విద్య. మా గురుకుల పాఠశాలల్లో వసతుల కల్పనకు వెంకయ్యనాయుడే స్ఫూర్తి. సాంకేతికత పరిజ్ఞానాన్ని సమర్థంగా వాడుకునే దేశమే ముందుకెళ్తోంది. ఎంత చదువుకుని, ఉన్నతస్థానానికి వెళ్లినా దేశం పట్ల భక్తి ఉండాలి, ఎక్కడికి వెళ్లినా నేషన్ ఫస్ట్ అనే భావన అందరిలో ఉండాలని' యోగి ఆదిత్యనాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, మంత్రులు నారాయణ, సత్యకుమార్?తోపాటు తదితరులు హాజరయ్యారు.

"స్వర్ణభారత్ ట్రస్ట్ 25 ఏళ్లుగా సేవలు అందించడం అభినందనీయం. సమాజసేవకు వెంకయ్యనాయుడు తీసుకున్న సంకల్పం గొప్పది. స్వర్ణభారత్ ట్రస్ట్‌లో విద్య తోపాటు నైపుణ్య శిక్షణనూ అందిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల యువత, మహిళలకు ఉపాధి కల్పిస్తున్నారు. ఉత్తరాదికి, దక్షిణాదికి వారధిగా వెంకయ్యనాయుడు పని చేశారు. మన పల్లెలు జ్ఞానానికి, ఆర్థికాభివృద్ధికి మూలకేంద్రాలు. ఒకప్పుడు మన గ్రామాలన్నీ స్వయంపోషకాలుగా ఉండేవి. అందుకే గ్రామాలకు తరలండి అంటూ గాంధీజీ పిలుపునిచ్చారు. పేద పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పడం జాతి నిర్మాణానికి సాయం చేయడమే. ఎక్కడికి వెళ్లినా భారతీయులం అంటూ గర్వంగా చెప్పుకోవాలి. గ్రామీణ ఉత్పత్తులకు ప్రపంచస్థాయి మార్కెటింగ్ సదుపాయాలు ఉన్నాయి."

స్వర్ణభారత్ ట్రస్ట్ తనకు మానస పుత్రికని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు చెప్పారు. తన పేరుపై ఉన్న ఆస్తులు ట్రస్ట్‌కే చెందుతాయని ప్రకటించారు. ప్రతిఒక్కరూ జీవితంలో కొంతభాగం సేవకు కేటాయించాలని పిలుపునిచ్చారు. ఒకప్పుడు ఉత్తర్‌ప్రదేశ్ దేశంలో చాలా వెనుకబడిన ప్రదేశంగా ఉండేదని గుర్తుచేశారు. యోగి ఆదిత్యనాథ్ పాలనలో ఉత్తర్‌ప్రదేశ్ ఉత్తమప్రదేశ్‌గా మారిందని ఆయన ప్రశంసించారు. గ్రామీణ యువతకు నైపుణ్య శిక్షణ, ఉచిత విద్య, వైద్యం అందిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు ట్రస్ట్ నిరంతరం కృషి చేస్తోందని మేనేజింగ్ ట్రస్టీ దీపా వెంకట్ తెలిపారు.



అంతకుముందు అక్షర విద్యాలయ ప్రాంగణంలోని హెలిప్యాడ్ వద్ద యోగి ఆదిత్యనాథ్‌కు ట్రస్ట్ నిర్వాహకులు, నేతలు స్వాగతం పలికారు. అనంతరం సోమా సాంకేతిక శిక్షణ కేంద్రాన్ని ఆదిత్యనాథ్ సందర్శించి అక్కడ శిక్షణ పొందుతున్న యువతతో మాట్లాడారు. స్వర్ణభారత్ ట్రస్ట్‌లో యువతకు ఇస్తున్న సాంకేతిక శిక్షణ, నైపుణ్యాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల స్కేటింగ్ ప్రదర్శనను ఆసక్తిగా వీక్షించారు. అక్షర విద్యాలయ నిర్వహణను యోగి ప్రశంసించారు.

### మాతృభూమికి సేవ కోసం

గ్రామీణ సాధికారత, వికాసమే లక్ష్యంగా, సేవే పరమావధిగా పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు మానస పుత్రికగా 2001లో ఆవిర్భవించింది. వెంకయ్యనాయుడు స్ఫూర్తితో ఆయన మిత్రులు 8 మంది మాతృభూమికి సేవ చేయాలన్న సంకల్పంతో దీనిని ప్రారంభించారు. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వెంకటాచలంలో నెలకొల్పిన ట్రస్ట్ సేవలు బహుముఖంగా విస్తరించాయి. విజయవాడ సమీపంలోని ఆత్కూరు, హైదరాబాద్‌లోని ముచ్చింతల్‌లోనూ స్వర్ణభారత్ ట్రస్ట్ శాఖలు ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున శిక్షణ, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది.

రాజకీయ కార్యక్రమాలకు తావులేకుండా ప్రభుత్వాల నుంచి సాయం, నిధులు ఆశించకుండా, భావసారూప్యం, సేవాతత్పరత గల వ్యక్తులు, సంస్థల భాగస్వామ్యం, సహకారంతో కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ట్రస్ట్ ఛైర్మన్‌గా ఉన్నారు. ఈ పాతికేళ్లలో ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని పలు ప్రాంతాలకు చెందిన లక్షల మంది పేదలు, మహిళలు, రైతులు, గ్రామీణ యువత జీవితాల్లో వెలుగులు నింపింది. విద్యార్థులు, యువతకు నైపుణ్య శిక్షణ, గ్రామీణ మహిళలకు స్వయం ఉపాధిలో శిక్షణ పేదలకు విద్య, వైద్యం ఉచితంగా అందించేందుకు కృషి చేయడం అనే లక్ష్యాలను త్రికరణ శుద్ధిగా ఆచరిస్తోంది.పలు ప్రాంతాలకు చెందిన లక్షల మంది పేదలు, మహిళలు, రైతులు, గ్రామీణ యువత జీవితాల్లో వెలుగులు నింపింది. విద్యార్థులు, యువతకు నైపుణ్య శిక్షణ, గ్రామీణ మహిళలకు స్వయం ఉపాధిలో శిక్షణ పేదలకు విద్య, వైద్యం ఉచితంగా అందించేందుకు కృషి చేయడం అనే లక్ష్యాలను త్రికరణ శుద్ధిగా ఆచరిస్తోంది.

# పాదయాత్రల కౌంటర్...

**విజయవాడ :** ఏపీ రాజకీయాలలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చూపిస్తున్న తెగువ మామూలుగా లేదు. ప్రభుత్వంలో కీలక వ్యక్తిగా కొనసాగుతూనే.. ప్రతిపక్ష హోదా కూడా దక్కించుకోలేని మాజీ ముఖ్యమంత్రి జగన్ ప్లాన్లకు ఎక్కడికి అక్కడ చెక్ పెడుతున్నారు. తాజాగా జగన్ పాదయాత్ర చేస్తారని వైసిపి తెగ ప్రచారం చేస్తున్న నేపథ్యంలో.. దానికి ప్రారంభంలోనే లోకేష్ చెక్ పెట్టారు.2027 లో వాస్తవానికి ఏపీలో ఎన్నికలు జరగవు. అయితే 2027 లోనే పాదయాత్ర చేస్తానని జగన్ ఇప్పటికే ప్రకటించినట్టు తెలుస్తోంది. సరిగ్గా 2017 నవంబర్ 6న ఆయన పాదయాత్ర చేశారు. 2019లో జరిగిన ఎన్నికల్లో ఏకంగా 151 సీట్లను గెలుచుకొని.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారు. ఈసారి కూడా అదే ఫార్ములా రిపీట్ అవుతుందని జగన్ భావిస్తున్నారు. ఒకరకంగా ఎన్నికలకు రెండు సంవత్సరాల ముందుగానే జగన్ పాదయాత్రకు ప్రణాళిక రూపొందించడం విశేషం.గతంలో ఎన్నికలకు ఏడాదిన్నరకు ముందుగానే పాదయాత్ర ఫిక్స్ చేస్తే.. ఈసారి దాన్ని రెండు సంవత్సరాలకు ముందుగానే పొడిగించారు. గతంలో జగన్ 3700 కిలోమీటర్ల దాకా పాదయాత్ర చేశారు. ఈసారి ఏకంగా 5000 కిలోమీటర్లను టార్గెట్ గా పెట్టుకున్నారు. ఈసారి పూర్తిగా గ్రామాల మీదుగా వైయస్ జగన్ పాదయాత్ర సాగుతుందని వార్తలు వస్తున్నాయి. ఎన్నికలకు రెండు సంవత్సరాలు ముందుగానే అంటే దాదాపు 730 రోజులు.. ఒకవేళ మధ్యలో జగన్ విశ్రాంతి తీసుకున్న సరే రోజుకు మూడు గ్రామాలను కవర్ చేయాలని వైసిపి నేతలు డిజైన్ చేసినట్టు తెలుస్తోంది. వైసిపికి గ్రామీణ ప్రాంతాలలో ఓటు బ్యాంకు ఉందని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సంక్షేమ పథకాలు గ్రామీణ ప్రాంతాలలోనే అధికంగా అమలు చేసినట్టు వారు గుర్తు చేసుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు.. ఇతర సమీకరణాలు తనకు అనుకూలంగా ఉంటాయని వైసీపీ నేతలు భావిస్తున్నారు.కూటమి ప్రభుత్వం పట్ల ప్రజలలో ఉన్న వ్యతిరేకత తమకు అనుకూలంగా ఉంటుందని వైసీపీ నేతలు అంటున్నారు. అయితే ఇప్పుడు టిడిపి అంతకు మించిన ప్రణాళికతో ఉంది. కేవలం వైసీపీ మీద ఉన్న నెగిటివిటీని మాత్రమే కాకుండా.. అమరావతి.. రాజధాని అభివృద్ధి.. మౌలిక సదుపాయాలు.. సాగునీటి ప్రాజెక్టులు వంటి



వాటిని ప్రధానంగా ప్రచారం చేసుకుంటున్నది. మెరుగైన సంక్షేమం అందిస్తున్నామని ఇప్పటికే టిడిపి వివిధ వేదికలలో వైసిపి కి చెక్ పెట్టే విధంగా ప్రచారం చేస్తోంది. వైసీపీ ప్రణాళికలకు గట్టిగానే దెబ్బకొట్టే విధంగా అడుగులు వేస్తోంది. ఒకవేళ ఇప్పుడు టిడిపి ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమానికి ఎక్కువ ఇస్తామని వైసిపి చెబితే ప్రజల్లో కొత్త సానుకూలత వచ్చే అవకాశం ఉంది. అయితే కేవలం సంక్షేమ మాత్రమే కాకుండా.. అభివృద్ధి ఎజెండాను కూడా వైసిపి చూపించాల్సి ఉంటుంది.ఏపీ రాజధాని విషయంలో వైసిపికి ఇప్పటికి ఒక క్లారిటీ లేదు. గతంలో మూడు రాజధానులు అన్నారు. ఆ తర్వాత విశాఖపట్నం అన్నారు. ఇప్పుడేమో మావిగన్ అంటున్నారు. ఒకవేళ మావిగన్ గురించి వైసిపి ఇప్పటికంటే ఎక్కువ ప్రచారం చేసినప్పటికీ.. అప్పటికే అమరావతి మొదటి దశ పూర్తవుతుంది. అలాంటప్పుడు వైసిపి మావిగన్ గురించి డప్పు కొట్టి చెప్పిన ప్రయోజనం ఉండదు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏపీలో సాగునీటి ప్రాజెక్టులను వరుసగా ప్రారంభించుకుంటూ వెళ్తోంది. అంతేకాదు, పోలవరం కూడా పూర్తి చేస్తామని చెబుతోంది. ఎన్నికల నాటికి కొన్ని కీలకమైన ప్రాజెక్టులు కూడా పూర్తవుతాయని కూటమి నేతలు అంటున్నారు. అలాంటప్పుడు జగన్ పాదయాత్ర చేస్తున్నప్పుడు ఎలాంటి విమర్శలు చేస్తారు.. క్రెడిట్ చోరీ అంటూ ఒకవేళ జగన్ విమర్శలు చేసినప్పటికీ ఉపయోగము ఉండదు.జగన్ చేస్తున్న పాదయాత్రకు కౌంటర్ గా.. ఏపీ విద్యాశాఖ మంత్రి లోకేష్ కూడా పాదయాత్ర చేస్తారని.. జగన్ పర్యటించిన ప్రాంతాలకు దగ్గరగానే లోకేష్ పాదయాత్ర కూడా సాగుతుందని కూటమినేతలంటున్నారు. జగన్ కూటమి ప్రభుత్వం మీద చేసే ప్రతి విమర్శకు లోకేష్ గట్టిగా బదులు చెబుతారని.. దీనికి సంబంధించి గట్టిగానే బ్లూ ప్రింట్ రూపొందించారని సమాచారం. సాధారణంగా ప్రతిపక్షం పాదయాత్ర చేస్తూ ఉంటుంది. కానీ ఏపీలో వైసిపికి ప్రతిపక్ష హోదా లేదు. కానీ ఇక్కడ చిత్రంగా అధికార పక్షంలో ఉన్న టిడిపి పాదయాత్ర చేసేందుకు సిద్ధంగా ఉంది. ఈ ప్రకారం చూసుకుంటే 2027 లో ఏపీ రాజకీయాలలో పెను ప్రకంపనలు చెలరేగడం ఖాయమైసిపికి ప్రతిపక్ష హోదా లేదు. కానీ ఇక్కడ చిత్రంగా అధికార పక్షంలో ఉన్న టిడిపి పాదయాత్ర చేసేందుకు సిద్ధంగా ఉంది. ఈ ప్రకారం చూసుకుంటే 2027 లో ఏపీ రాజకీయాలలో పెను ప్రకంపనలు చెలరేగడం ఖాయం.

## వ్యవసాయ కూలి నుంచి లేడీ డాన్ వరకు..

**తిరుపతి :** చిన్న గదిలో ఉంటూ.. వ్యవసాయ కూలీగా జీవితం మొదలుపెట్టిన ఓ మహిళ మాజీ మంత్రి కీలక అనుచరుడి సాయంతో లేడీ డాన్‌గా ఎదిగింది. ఆమె మదలనపల్లెకు చెందిన కోనేటి సులోచన. స్థానికంగా 'లేడీ డాన్'గా చలామణి అవుతూ అనేక అక్రమాలకు పాల్పడింది. శనివారం కోనేటి సులోచన ఇంట్లో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. మాజీ మంత్రి ముఖ్య అనుచరుడితో చేతులు కలిపి వందల కోట్ల విలువైన భూములను అక్రమంగా కాజేసిన వ్యవహారం వెలుగులోకి రావడంతో.. కోర్టు ఆదేశాలతో తనిఖీలు నిర్వహించారు. మదనపల్లె డీఎస్పీ బుచ్చిరాజు ఆధ్వర్యంలో సీఐలు మోహన్ కుమార్, రాజారెడ్డి, మహమ్మద్ రఫీలతో కూడిన మూడు టీమ్‌లు నిర్వహించాయి. సులోచన నివాసంతో పాటు ఆమె సోదరుడు శ్రీనివాసులు ఇంట్లో తనిఖీలు చేశారు. పోలీసులు తనిఖీల్లో 50 రకాల కీలక ఆస్తి డాక్యుమెంట్స్ స్వాధీనం చేసుకున్నారు. వీటిల్లో 15 ఫోర్జరీ సంతకాలు చేసి ఉంచిన పాత ఖాళీ బాండు పేపర్లు బయటపడ్డాయి. అప్పులు ఇచ్చినట్లు నమ్మించి, వారి నుంచి బలవంతంగా ఖాళీ బాండ్లపై సంతకాలు తీసుకుని ఆస్తులు లాక్కోవడానికి వీటిని ఉపయోగించినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఈ పత్రాలను ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీకి పంపినట్లు డీఎస్పీ తెలిపారు. సులోచన పేరుపై బండకమ్మమీదపల్లెలో రూ.60 కోట్ల విలువైన 502 చదరపు గజాల స్థలం, బిల్డింగ్, పొన్నూటిపాళ్యంలో 1.75 ఎకరాల భూమి ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఫోర్జరీ పవర్ ఆఫ్ అటార్నీ దస్తావేజును ఉపయోగించి 10 కోట్ల విలువైన 47 సెంట్ల భూమిని ఆక్రమించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ భూమిని మాజీ మంత్రి భార్య పేరిట 2023 జూన్‌లో గిఫ్ట్‌డీడ్‌గా మార్చినట్లు గుర్తించారు. గతంలో కోట్ల విలువైన భూములను అక్రమంగా రాయించుకున్నారని బాధితులుచ్చిన ఫిర్యాదుతో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ నేపథ్యంలో మదనపల్లె లేడీ డాన్ అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి. అయితే పోలీసుల తనిఖీలు చేస్తున్న క్రమంలో సులోచన ఇంట్లో లేదు. ఆమె విజయవాడలో ఉన్నట్లు గుర్తించారు. సులోచన ఇంట్లో స్వాధీనం చేసుకున్న పత్రాల వివరాలను ఇంట్లో ఉన్న ఆమె పిల్లలకు అందజేశారు. బాధితుడు మార్పు వెంకటేష్ నాయుడు ఇచ్చిన ఫిర్యాదుతో కోర్టు ఆదేశాలతో పోలీసులు తనిఖీలు నిర్వహించనట్లు సమాచారం. లేడీడాన్ సులోచనపై మదనపల్లె ఒకటో, రెండో పట్టణ, పోలీసు స్టేషన్లలో 14 క్రిమినల్ కేసులు, రౌడీషీట్ ఉండడం గమనార్హం.

## స్వదేశ్ దర్శన్ పేరుతో బుద్దిస్ట్ ఎక్స్ పీరియన్స్

**శ్రీకాకుళం :** స్వదేశ్ దర్శన్ 2.0, ప్రసాద్ పథకాల కింద మొత్తం రూ. 419.30 కోట్లతో రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది. స్వదేశ్ దర్శన్ పథకంలో రూ. 152 కోట్లతో ఇప్పటికే అరకు గుహలు, సూర్యలంక బీచ్ అభివృద్ధి చేయడంతో పాటు నాగార్జునసాగర్ వద్ద బుద్దిస్ట్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ కూడా నిర్మిస్తున్నారు. భవిష్యత్‌లో అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయలో రూ. 101.07 కోట్లతో అరకు కల్చరల్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్, శ్రీకాకుళం జిల్లాలో ప్రసిద్ధి చెందిన అరసవల్లి సూర్యనారాయణస్వామి ఆలయ పరిసరాలు, గన్నవరం మైస్ సెంటర్ ఏర్పాటు, నెల్లూరు జిల్లాలో వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి ఆలయ అభివృద్ధి చేయనున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రకృతి అందాలను బయట ప్రపంచానికి చూయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. టూరిస్ట్ ప్లేస్‌లుగా పేరొందిన కొన్ని ప్రదేశాలను మరింత అందంగా మార్చేందుకు భారీగా నిధులు వెచ్చిస్తున్నారు. స్వదేశ్ దర్శన్ 2.0, ప్రసాద్ పథకాల కింద మొత్తం రూ. 419.30 కోట్లతో రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల అభివృద్ధికి ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది.అరకు, అరసవల్లి, గన్నవరం, వేదగిరి ప్రాంతాల అభివృద్ధికి కేంద్రానికి ప్రతిపాదనలు పంపిన టెండర్లకు కూడా ఆహ్వానించింది. స్వదేశ్ దర్శన్ పథకంలో రూ. 152 కోట్లతో ఇప్పటికే అరకు గుహలు, సూర్యలంక బీచ్ అభివృద్ధి చేయడంతో పాటు నాగార్జునసాగర్ వద్ద బుద్దిస్ట్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ కూడా నిర్మిస్తున్నారు.అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయలో రూ. 101.07 కోట్లతో అరకు కల్చరల్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు. కొత్తవలసలో ఐటీడీఏకు చెందిన 19.23 ఎకరాల స్థలంలో దీన్ని అభివృద్ధి చేయనున్నారు. గిరిజన సంస్కృతి, స్థానిక వంటకాలు, అరకు కాఫీ, చిరు ధాన్యాల ప్రత్యేకతలను పర్యాటకులకు పరిచయం చేయనున్నారు.శ్రీకాకుళం జిల్లాలో ప్రసిద్ధి చెందిన అరసవల్లి సూర్యనారాయణస్వామి ఆలయ పరిసరాలను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రూ. 107.94 కోట్లతో అరసవల్లి సన్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు. నాగావళి నది ఒడ్డున చారిత్రక డచ్ హెరిటేజ్ భవనాన్ని పునరుద్ధరించి వినియోగంలోకి తీసుకురానున్నారు.గన్నవరం ఎయిర్‌పోర్ట్‌కు కిలోమీటర్ దూరం సుమారు ఐదెకరాల విస్తీర్ణంలో రూ. 176 కోట్లతో గన్నవరం మైస్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు. నెల్లూరు జిల్లాలో వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని రూ. 34.29 కోట్లతో ప్రసాద్ పథకం కింద అభివృద్ధి చేయనున్నారు. వీటితో పాటు స్వదేశ్ దర్శన్ 2.0లో మరికొన్ని ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ప్రతిపాదనలు సిద్ధం చేస్తోంది.

## కార్యకర్తలే పార్టీకి బలం..

-మొదటిపేజీ తరువాయి

హెచ్చరించారు.

### విజన్-2047తో నియోజకవర్గాల అభివృద్ధి

స్వర్ణాంధ్ర విజన్-2047 డాక్యుమెంట్‌పై సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా దృష్టి సారించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విజన్‌కు నియోజకవర్గాల స్థాయిలో ఎమ్మెల్యేలు తమ ఆలోచనలతో విలువ జోడించాలని (వాల్యూ ఎడిషన్) సూచించారు. "విజన్ ప్లాన్ అమలు చేస్తే అభివృద్ధి సాధ్యమవడమే కాదు, ఎన్నికల్లోనూ గెలుపు ఖాయం. పేద-ధనిక మధ్య అంతరాలు తగ్గించడమే ఈ విజన్ ప్రధాన లక్ష్యం. ఆర్థిక కష్టాలు ఉన్నప్పటికీ, ప్రతి నియోజకవర్గానికి రూ.1 కోటి చొప్పున కేటాయించాలని నిర్ణయించాం" అని తెలిపారు. కేంద్ర మంత్రులుగా ఉన్నవారు జాతీయ స్థాయిలో శాఖలను పర్యవేక్షిస్తున్న స్ఫూర్తితోనే తమ జిల్లాలను అభివృద్ధి చేయాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రజాప్రతినిధుల్లో ఉన్నత విద్యావంతులు, రిటైర్డ్ ఉద్యోగులు, పారిశ్రామికవేత్తలు ఉన్నారని, వారంతా తమ అనుభవంతో విజన్ డాక్యుమెంట్లను అధ్యయనం చేసి, వినూత్నంగా ఆలోచించాలని కోరారు. "వందేళ్లలో జరిగే పనులను పదేళ్లలో పూర్తి చేసే టెక్నాలజీ ఇప్పుడు అందుబాటులో ఉంది. ప్రతి ఎమ్మెల్యే అకుంఠిత దీక్షతో పనిచేస్తే అద్భుతాలు సృష్టించవచ్చు" అని చంద్రబాబు అన్నారు. పెట్టుబడులను ఆకర్షించేందుకు 28 కొత్త పాలసీలు తీసుకొచ్చినట్లు ఆయన గుర్తుచేశారు.

## తాగునీటి కష్టాలకు చెక్

తాగునీటి ఎద్దడి అధికంగా ఉన్న ప్రాంతాల్లో నీటి ప్రాజెక్టుల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. ఏడాది చివరినాటికి పూర్తి చేయాల్సిన లక్ష్యాలను నెలలు, వారాల వారీగా విభజించుకుని ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలన్నారు. తద్వారా పనుల్లో వేగం పెరిగి నిర్దేశిత గడువులోపు ప్రజలకు తాగునీటి సౌకర్యం అందుబాటులోకి వస్తుందని స్పష్టం చేశారు. జల్ జీవన్ మిషన్ - అమరజీవి జలధారల కింద రూ. 2,370 కోట్లతో చేపట్టిన 'చిత్తూరు మల్టీ విలేజ్ స్కీమ్' పనుల పురోగతిపై పవన్ సమీక్షించారు. ప్రాజెక్టు నిర్మాణం, పైప్‌లైన్ నిర్మాణం కోసం వివిధ శాఖల నుంచి పొందాల్సిన అనుమతులపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలోని ప్రతి పల్లెకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తోందని అధికారులు తెలుపుతున్నారు. కేంద్ర నిధులు ఉపయోగించుకుని జల్‌జీవన్‌మిషన్ ద్వారా ప్రతీ ఒక్కరి దాహార్తి తీర్చాలనే సంకల్పాన్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అమరజీవి జలధార రూపంలో ముందుకు తీసుకెళ్తున్నారు. అత్యంత నీటి ఎద్దడి కలిగిన ప్రాంతాల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా అడుగులు వేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి, 2024తో ముగిసిన జల్‌జీవన్‌మిషన్ గడువును 2028 వరకు పొడిగించారు. జల్‌జీవన్ మిషన్ 2.0 కింద దాదాపు రూ. 26,000 కోట్ల విలువ చేసే తాగునీటి ప్రాజెక్టులు ముందుకు తీసుకువెళు న్నారు.

అందులో మొదటి విడతగా రూ. 7,910 కోట్లతో 5 జిల్లాల పరిధిలో చేపట్టిన 5 మెగా వాటర్ గ్రిడ్ పథకాల్లో చిత్తూరు కూడా ఒకటి. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని పశ్చిమ ప్రాంత ప్రజలకు శాశ్వత తాగునీటి భద్రత కల్పించేందుకు జల్ జీవన్ మిషన్, అమరజీవి జలధార నిధులతో రూ. 2,370 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిష్ఠాత్మక తాగునీటి సరఫరా పనులు చేపట్టినట్ల సంబంధిత అధికారులు వివరిస్తున్నారు. పవన్ కల్యాణ్ పర్యవేక్షణలో ప్రాజెక్టు పనులు వేగంగా కొనసాగుతున్నాయి. గండికోట, వెలిగల్లు జలాశయాలను నీటి వనరులుగా వినియోగిస్తూ అమలవుతున్న ఈ ప్రాజెక్టు ద్వారా 3 నియోజకవర్గాల పరిధిలోని 18 మండలాల్లో ఉన్న 3,163 ఆవాసాలకు స్వచ్ఛమైన తాగు నీరు అందించనున్నారు. సుమారు 25 లక్షల మంది ప్రజలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందనున్నారు.

### నాణ్యతా లోపాలు లేకుండా

చిత్తూరు మల్టీ విలేజ్ తాగునీటి పథకానికి సంబంధించి గండికోట వద్ద ఇంటేక్ వెల్ నిర్మాణం జరుగుతోంది. నాలుగు రా వాటర్ సంపులు నిర్మించాల్సి ఉండగా, మూడింటి పనులు వేగంగా సాగుతున్నాయి. గ్రౌండ్ లెవల్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ల నిర్మాణం, గుర్రంకొండ వద్ద 75 మిలియన్ లీటర్ల సామర్థ్యంతో ఒక నీటి శుద్ధి కేంద్రం, వెలిగల్లు వద్ద 26 మిలియన్ లీటర్ల సామర్థ్యంతో మరో నీటి శుద్ధి కేంద్రం నిర్మాణ దశలో ఉన్నాయి. ఇప్పటివరకు దాదాపు 130 కిలోమీటర్ల పైప్‌లైన్ నిర్మాణం కూడా పూర్తయ్యింది. 7 నీటి సంపులు, 5 ఓవర్‌హెడ్ ట్యాంకులు, 14 గ్రౌండ్ లెవల్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ల పనులు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి. జల్ జీవన్ మిషన్, అమరజీవి జలధార పనుల్లో నాణ్యతా లోపాలు లేకుండా చేపట్టాలని పవన్ కల్యాణ్ అధికారులకు సూచించారు.

## సైబర్ నేరాలపై పోలీసుల యుద్ధం

-మొదటిపేజీ తరువాయి

సమాచారాన్ని సేకరిస్తారు. డార్క్‌వెబ్ మార్కెట్ ప్లేస్‌లు, హ్యాకర్ గ్రూపులు, ఎన్‌క్రిప్టెడ్ చాట్‌లలో జరిగే డేటా విక్రయాలు, మాల్‌వేర్ డీల్స్‌ను పర్యవేక్షిస్తారు. ఐపీ చిరునామాలు, డొమైన్ నేమ్‌లు, మాల్‌వేర్ శాంపిల్స్, సిస్టమ్ లాగ్‌లను రికార్డు చేస్తారు. నేరగాళ్లు వాడిన టెక్నిక్స్, ప్యాటర్న్ గమనిస్తారు. దాడులు, నేరాలను ముందుగానే అంచనా వేసి హెచ్చరికలు జారీచేస్తారు.




### శాస్త్రీయ పద్ధతిలో ఆధారాల సేకరణ

సైబర్ నేరాల్లో వాడిన డిజిటల్ పరికరాల నుంచి సాక్ష్యాలు, ఆధారాలను శాస్త్రీయ పద్ధతిలో సేకరిస్తారు. నేరగాళ్లు వాడిన కంప్యూటర్లు, మొబైల్ ఫోన్లు, హార్డ్‌డిస్క్‌లు, పెన్‌డ్రైవ్‌ల్లోని డేటాను రికవరీ చేసి, భద్రపరుస్తారు విశ్లేషిస్తారు. ఆ ఆధారాలను న్యాయస్థానాల్లో సమర్పించేందుకు వీలుగా నివేదికలు రూపొందిస్తారు.

సొత్తు విత్ డ్రా చేసే వీల్లేకుండా హోల్డ్ : సైబర్ నేరగాళ్లు కొల్లగొట్టిన సొత్తు ఏయే మ్యూల్ ఖాతాలకు, డిజిటల్ వాలెట్‌లకు, క్రిప్టో కరెన్సీకి మళ్లిందో సిబ్బంది ట్రాక్ చేస్తారు. ఆ సొత్తును నేరగాళ్లు తీసుకోకుండా వెంటనే ఖాతాలను స్తంభింపజేస్తారు. బాధితులు 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదిస్తే సంబంధిత బ్యాంకులకు వెంటనే ఆటోమేటెడ్ సందేశాలు వెళ్లేలా చూస్తారు. దోచేసిన సొత్తును విత్ డ్రా చేసే వీల్లేకుండా హోల్డ్‌లో పెడతారు.

### ముందుగానే ముప్పు గుర్తింపు

రాష్ట్ర పరిధిలోని ప్రభుత్వ డిజిటల్ మౌలిక సదుపాయాలు, కీలక రంగాల నెట్‌వర్క్‌లపై సైబర్ దాడులు జరగక ముందే ముప్పు గుర్తిస్తారు. అనధికార లాగిన్ యత్నాలు, పరిమితికి మించి డేటా బదిలీ తదితర అనుమానాస్పద చర్యలను కృత్రిమ మేధతో పసిగడతారు. కొత్తగా వస్తున్న మాల్‌వేర్‌లు, వైరస్‌లు, అంతర్జాతీయ హ్యాకింగ్ గ్రూపుల వ్యూహాల సమాచారాన్ని సేకరించి సిస్టమ్‌లను నవీకరిస్తారు.

నేరపూరిత కార్యకలాపాల కోసం సైబర్ గస్తీ : నేరపూరిత డిజిటల్ కార్యకలాపాలను గుర్తించేందుకు సైబర్ గస్తీ నిర్వహిస్తారు. సామాజిక మాధ్యమాలు, వెబ్‌సైట్‌లలో చట్టవిరుద్ధ కార్యకలాపాలు, దేశభద్రతకు భంగం కలిగించే, హింసను ప్రేరేపించే, విద్వేషాలు రెచ్చగొట్టే సమాచారాన్ని పరిశీలిస్తారు. ఆన్‌లైన్ వేధింపులు, చైల్డ్ పోర్నోగ్రఫీ తదితరాలను ముందే గుర్తించి అడ్డుకుంటారు. ఫిషింగ్ లింక్‌లు, నకిలీ పెట్టుబడి యాప్‌లు, మోసపూరిత ప్రకటనలు, నకిలీ వెబ్‌సైట్‌లను ఎప్పటికప్పుడు బ్లాక్ చేస్తారు. డార్క్‌నెట్‌లో జరిగే అక్రమ ఆయుధాల విక్రయం, మత్తు పదార్థాల సరఫరా, హ్యాకింగ్ టూల్స్, దొంగిలించిన డేటా విక్రయాలపై కన్నేసి ఉంచుతారు.

దర్యాప్తు అధికారులకు సంక్లిష్ట సాంకేతిక విషయాల్లో తక్షణ సాయం, విశ్లేషణ, నైపుణ్యాన్ని అందించేందుకు టెక్నికల్ అసిస్టెన్స్ యూనిట్ సైబర్ గార్డ్‌లో అంతర్భాగంగా ఉంటుంది. సైబర్ నేరాలను అరికట్టడానికి, బాధితుల ఆర్థికనష్టాన్ని తగ్గించటానికి, దర్యాప్తు సంస్థలు, బ్యాంకులు, ఫైనాన్షియల్ గేట్‌వేలు, టెలికాం సంస్థలతో కలిసి పోలీసులు ఇక్కడి నుంచి పనిచేస్తారు. తక్షణ సాయం, విశ్లేషణ, నైపుణ్యాన్ని అందించేందుకు టెక్నికల్ అసిస్టెన్స్ యూనిట్ సైబర్ గార్డ్‌లో అంతర్భాగంగా ఉంటుంది. సైబర్ నేరాలను అరికట్టడానికి, బాధితుల ఆర్థికనష్టాన్ని తగ్గించటానికి, దర్యాప్తు సంస్థలు, బ్యాంకులు, ఫైనాన్షియల్ గేట్‌వేలు, టెలికాం సంస్థలతో కలిసి పోలీసులు ఇక్కడి నుంచి పనిచేస్తారు.

# ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించండి

**-పర్యావరణాన్ని పరిరక్షించండి"**
**-సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం, విక్రయాలు నిల్వను పూర్తిగా నిషేధించాలి**
**-పర్యావరణహిత వస్తువులను వినియోగించాలి**

**పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 7 :**





పులివెందుల పూలంగళ్ల సర్కిల్ మెయిన్ రోడ్ నందు నిషేధిత ప్లాస్టిక్ ఉపయోగిస్తున్న వారికి చట్టపరంగా జరిమానా విధించటం జరిగింది. సోమవారం పులివెందుల మున్సిపల్ కమీషనర్, ఆదేశాలతో శానిటరీ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ మహమ్మారిపై తనిఖీలు నిర్వహించటం జరుగుతుంది. ఈ సందర్భంగా దుకాణ యజమానులకు మున్సిపల్ అధికారులు సూచిస్తూ,పులివెందుల పట్టణ ప్రజలు, వ్యాపారులు మరియు అన్ని వాణిజ్య సంస్థల యజమానులకు పులివెందుల మున్సిపాలిటీ తరపున తెలియజేయడశీ ఏమనగా పట్టణంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం, విక్రయాలు మరియు నిల్వను పూర్తిగా నివారించేందుకు మున్సిపల్ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, వాటిలో భాగంగా పులివెందుల పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన కల్పించడంతో పాటు, నిషేధిత ప్లాస్టిక్ వస్తువులపై తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.ప్రజలు మరియు వ్యాపారులు ప్లాస్టిక్ కవర్లకు బదులుగా గుడ్డ సంచులు, పునర్వినియోగ సంచులు మరియు పర్యావరణహిత వస్తువులను వినియోగించాలని మున్సిపాలిటీ విజ్ఞప్తి చేస్తోంది.అలాగే, వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో పడవేయకుండా, తడి మరియు పొడి చెత్తను వేర్వేరుగా అందించి పట్టణ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరుతూ,ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించండి -- పర్యావరణాన్ని పరిరక్షించాలని సూచనలు సలహాలు అందించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిత్య అన్నదానానికి కోడి రమణ లక్ష రూపాయలు విరాళం

**-కమిటీ సభ్యులు చెక్కును అందజేసిన ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి**

**పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 7 :**



గండి వీరాంజనేయ స్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదానానికి పులివెందుల మాజీ కౌన్సిలర్ కోడి రమణ, రాయుడు లు లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు. ఈ లక్ష రూపాయల చెక్కును గండి వీరాంజనేయ స్వామి దేవస్థానం కమిటీ సభ్యులకు సోమవారం ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, మాజీ చైర్మన్లు వరప్రసాద్, చిన్నప్ప, రసూల్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి చేతుల మీదుగా కమిటీ సభ్యులకు ఎంపీ అవినాష్ రెడ్డి నివాస ప్రాంగణంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ గండి వీరాంజనేయ స్వామి దేవస్థానంలో భక్తులకు నిత్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం గొప్ప విశేషం అన్నారు. నిత్య అన్నదానానికి కోడి రమణ లక్ష రూపాయలు విరాళం ఇవ్వడం అభినందనీయమన్నారు. కోడి రమణ ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగేంద్రరెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బ్రహ్మంగారిమఠం మండలంలోని లింగాలదిన్నెపల్లె ఎస్టీ కాలనీవాసులకు చెందాల్సిన అసైన్డ్ భూములు

**బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త సెప్టెంబర్ 7 :**





వారికి పూర్తిగా దక్కేంత వరకు తమ పోరాటం కొనసాగుతుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జి. శివకుమార్, కార్యదర్శి వి. అన్వేష్ స్పష్టం చేశారు. సోమవారం మండల తహశీల్దార్ కార్యాలయం ముందు లింగాలదిన్నెపల్లె అసైన్డ్ భూముల రక్షణ కమిటీ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2008 సంవత్సరంలో పలుగురాళ్లపల్లె రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 1938లో 94 మంది ఎస్టీ, బీసీ పేదలకు ఎకరా చొప్పున ప్రభుత్వం అసైన్డ్ పట్టాలు మంజూరు చేసిందని గుర్తుచేశారు. ఆ తర్వాత 2011లో సబ్ డివిజన్ చేసి, మ్యాప్ రూపొందించి, హద్దులు ఏర్పాటు చేసి భూమి అప్పగింత పత్రాలు కూడా అందజేయడంతో నాటి నుంచి వారు ఆ భూములను సాగు చేసుకుంటున్నట్లు తెలిపారు. యితే, గత నాలుగేళ్లుగా కొంతమంది భూకబ్జాదారులు దళితులను రెచ్చగొడుతూ, వారిని అడ్డుపెట్టుకుని భూములు కాజేయడానికి కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి మారుతూ అసైన్డ్ లబ్ధిదారులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. సర్వే నంబర్ 1938లో కేవలం 4, 5 మంది వ్యక్తులు దాదాపు 100 ఎకరాల భూమిని ఆక్రమించుకున్నారని, వెంటనే ఆ భూములను స్వాధీనం చేసుకుని జౌకుపల్లి, ముడుమాల, పలుగురాళ్లపల్లె గ్రామాల్లోని నిరుపేద దళితులకు పంచాలని డిమాండ్ చేశారు. లాగే, అదే సర్వే నంబర్ పరిధిలో జౌకుపల్లి, పలుగురాళ్లపల్లె, మల్లేపల్లి, పాపిరెడ్డిపల్లి గ్రామాల్లోని పేదలకు సుమారు 400 ఎకరాల డి.కె.టి. పట్టాలు మంజూరయ్యాయని, వెంటనే వీరందరికీ సర్వే చేసి భూములు అప్పగించాలని కోరారు. తహశీల్దార్ స్పందించి భూ ఆక్రమణదారుల నుంచి రక్షణ కల్పించి, బాధితులకు పాస్ పుస్తకాలు మంజూరు చేసి ఆన్‌లైన్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ నెల 10వ తేదీ నుంచి ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ధర్నా అనంతరం తహశీల్దార్‌కు ఎస్టీ కాలనీవాసుల అసైన్డ్ భూములకు సంబంధించిన డి.కె.టి. పట్టాలు, భూముల అప్పగింత పత్రాలు, స్కెచ్, మ్యాప్ తదితర రికారికల ప్రతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు గండి సునీల్ కుమార్, అసైన్డ్ భూముల రక్షణ కమిటీ సభ్యులు ఆంజనేయులు, వెంకటకృష్ణ, రఘు, అనసూయమ్మతో పాటు పెద్ద సంఖ్యలో బాధిత ప్రజలు పాల్గొన్నారు.

# కందిమల్లాయపల్లెలో ఘనంగా శ్రీ ఈశ్వరీదేవి అమ్మవారి మందిర పునఃనిర్మాణ శంకుస్థాపన

**-రూ. 3 కోట్ల అంచనా వ్యయంతో ఆలయ జీర్ణోద్ధరణ**

**బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త సెప్టెంబర్ 07 :**



కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలం, ప్రసిద్ధ శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి క్షేత్ర పరిధిలోని కందిమల్లాయపల్లెలో వెలసిన చారిత్రాత్మక జగన్మాత శ్రీ ఈశ్వరీదేవి అమ్మవారి మందిర పునఃనిర్మాణ శంకుస్థాపన మహోత్సవం సోమవారం అత్యంత వైభవంగా, శాస్త్రోక్తంగా జరిగింది. సుమారు 270 సంవత్సరాల ఘనమైన ప్రాచీన చరిత్ర కలిగిన ఈ పవిత్ర మందిరం కాలక్రమేణా జీర్ణావస్థకు చేరుకోవడంతో, భక్తుల ఆరాధనార్థం మరియు భావితరాల కోసం దీనిని పునఃనిర్మించాలని నిర్ణయించారు. పూజ్య మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వీరశివ కుమారస్వాముల వారి పిలుపు మేరకు, ప్రభుత్వం మరియు దాతల సహకారంతో ఈ మహత్తర కార్యానికి శ్రీకారం చుట్టారు. సోమవారం ఉదయం నిరాయుత శుభ ముహూర్తంలో పూజ్య స్వామీజీలు శ్రీ వీర శివకుమార స్వామి, శ్రీ దత్తాత్రేయ స్వామి, శ్రీ అచలానంద స్వాముల వారి పర్యవేక్షణలో మరియు ఆశీస్సులతో శంకుస్థాపన కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించబడింది. దేవదాయ, ధర్మదాయ శాఖ సర్వశ్రేయోనిధుల ద్వారా రూ. 2 కోట్ల 40 లక్షలు మరియు దాతలు, మఠం నిధులు రూ. 60 లక్షలు కలిపి మొత్తం రూ. 3 కోట్ల అంచనా వ్యయంతో ఈ మందిర పునఃనిర్మాణం చేపట్టనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ చొరవతో, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాలు మరియు దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆమోదంతో ఈ నిధులు మంజూరయ్యాయి. ఈ చారిత్రాత్మక వేడుకలో స్థానిక మండల అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, కడప జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కానాల మల్లికార్జున రెడ్డి, సొసైటీ బ్యాంక్ చైర్మన్ యల్లటూరి సాంబశివరెడ్డి, పూజా శివా యాదవ్, వివిధ మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, సమస్త దాతలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఆధునిక ఫీచర్లు, కొత్త ఇంజిన్‌తో మార్కెట్‌లోకి కొత్త పల్సర్ బైకులు

**-పల్సర్ 125, 150 కొత్త మోడళ్లను ఆవిష్కరించిన ఆయాన్ బజాజ్ షోరూం**

**వేంపల్లె సెప్టెంబర్ 7 (కదిలించే వార్త :**



బజాజ్ ఆటో సంస్థ తన ప్రసిద్ధ పల్సర్ ద్విచక్ర వాహన శ్రేణిలో కొత్త తరం పల్సర్ 125, 150 మోడళ్లను ఆధునిక ఫీచర్లు, కొత్త ఇంజిన్‌తో మార్కెట్‌లోకి తీసుకొచ్చిందని ఆయాన్ బజాజ్ షోరూం అధినేత డాక్టర్ ఇబ్రహీం తెలిపారు. సోమవారం సాయంత్రం వేంపల్లెలోని ఆయాన్ బజాజ్ షోరూంలో కొత్త పల్సర్ మోడళ్లను ప్రజాశక్తి సీనియర్ జర్నలిస్టు నైనా అబ్దుల్ గఫార్ బాష చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఇబ్రహీం మాట్లాడుతూ పల్సర్ బ్రాండ్ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆగస్టు 24న బజాజ్ ఆటో సంస్థ కొత్త మోడళ్లను ఆవిష్కరించిందన్నారు. పల్సర్ ప్రత్యేకతలను కొనసాగిస్తూనే ఇంజిన్, గేర్‌బాక్స్, ఛాసిస్, సస్పెన్షన్‌తో పాటు ఆధునిక సాంకేతిక ఫీచర్లను జోడించినట్లు తెలిపారు.కొత్త పల్సర్ 150లో 149.5 సీసీ ఇంజిన్, కొత్త గేర్‌బాక్స్, ఛాసిస్, మోనోషాక్ సస్పెన్షన్ అందుబాటులో ఉన్నాయని చెప్పారు. వీటితో మెరుగైన రైడింగ్ అనుభూతి లభించేలా మోడల్‌ను రూపొందించినట్లు పేర్కొన్నారు. అలాగే పల్సర్ 125లో 124.58 సీసీ ఇంజిన్, 5-స్పీడ్ గేర్‌బాక్స్‌తో పాటు కొత్త డిజైన్, మెరుగైన సస్పెన్షన్, ఆధునిక ఎలక్ట్రానిక్ ఫీచర్లను అందించినట్లు వివరించారు.కొత్త పల్సర్ మోడళ్లలో 5 అంగుళాల టీఎఫ్‌టీ కన్సోల్, గూగుల్ మ్యాప్స్ నావిగేషన్ వంటి ఆధునిక సదుపాయాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని ఇబ్రహీం తెలిపారు. స్పోర్టీ లుక్‌ను మరింత ఆకట్టుకునేలా షార్ప్ హెడ్‌ల్యాంప్, మసిల్యులర్ ఫ్యూయల్ ట్యాంక్, కొత్త ట్యాంక్ ఎక్స్‌టెన్షన్స్, రీడిజైన్ చేసిన సైడ్ ప్యానెల్స్, స్లీక్ టెయిల్ సెక్షన్ వంటి మార్పులు చేసినట్లు చెప్పారు.యువతను ఆకట్టుకునే స్పోర్టీ డిజైన్‌తో పాటు మెరుగైన రైడింగ్ అనుభూతిని అందించేలా కొత్త పల్సర్ మోడళ్లను రూపొందించినట్లు తెలిపారు. వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా ఆధునిక సాంకేతిక ఫీచర్లను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూర్య విలేకరి ఖదీర్, సాక్షి విలేకరి మనోహర్, వార్త విలేకరి అంజాద్ బాష, మెట్రో విలేకరి వెంకట సుబ్బారెడ్డి, ఆయాన్ బజాజ్ షోరూం సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు

**-ఈనెల 16 వరకు దరఖాస్తులకు గడువు..**
**-అవసరమైన ధ్రువపత్రాలు జత చేయాలి**

**వేంపల్లె సెప్టెంబర్ 7 (కదిలించే వార్త) :**



అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పింఛన్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని, అర్హులైన లబ్ధిదారులు పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో కుళాయమ్మ సూచించారు. ఈనెల 16వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకునేందుకు గడువు ఉందని తెలిపారు.సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కుళాయమ్మను టీడీపీ మండల కన్వీనర్ రామమునిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు నామా వేమ కుమార్, బీసీ నాయకుడు దక్కా రమేష్ కలిశారు. ఈ సందర్భంగా పింఛన్ల మంజూరుపై చర్చించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అనంతరం ఎంపీడీవో కుళాయమ్మ విలేకరులతో మాట్లాడుతూ వితంతువు, ఒంటరి మహిళ, వృద్ధాప్య, వికలాంగుల పింఛన్లకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆయా పింఛన్లకు సంబంధించిన అర్హత ధ్రువపత్రాలను దరఖాస్తులతో పాటు తప్పనిసరిగా జత చేయాలని సూచించారు.అర్హత ఉన్న ఏ ఒక్కరూ పింఛన్ ప్రయోజనానికి దూరం కాకుండా దరఖాస్తు ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అర్హులైన ప్రజలందరూ నిర్ణీత గడువులోగా దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీవో విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రమణయ్యతో పాటు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 'అభయ' పై అవగాహన కార్యక్రమం



**పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్7 :**

పులివెందుల లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ అండ్ టు ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ డాక్టర్ బి.శ్రీనివాసులు అధ్యక్షతన అభయ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఉపాధ్యాయ . అభయ వాలంటీర్ కరీ మున్నిసా మాట్లాడుతూ "అభయ బయటకు వెళ్లే అమ్మాయిలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు" గురించి బయటకు వెళ్లేటప్పుడు కుటుంబ సభ్యులు స్నేహితులకు మీ ప్రయాణ వివరాలు చెప్పండి.రాత్రివేళ ఒంటరిగా వెళ్లకుండా, వీలైతే సురక్షితమైన ప్రదేశాల్లో ప్రయాణించండి.ఫోన్‌లో Emergency/SOS సదుపాయం సిద్ధంగా ఉంచుకోండి. తెలియని వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం పంచుకో వద్దు.క్యాబ్/ఆటో ఎక్కితే వాహనం వివరాలను నమ్మకమైన వ్యక్తికి షేర్ చేయండి. అసౌకర్యంగా లేదా ప్రమాదంగా అనిపిస్తే వెంటనే సురక్షితమైన జనస ంచారం ఉన్న ప్రదేశానికి వెళ్లి సహాయం కోరండి.భారతదేశంలో అత్యవసర పరిస్థితుల్లో 112కు కాల్ చేయవచ్చు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనీత విద్యార్థినిలు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన వైయస్ మనోహర్ రెడ్డి, వైసిపి శ్రేణులు



**పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 7 :**

పులివెందుల పట్టణ పరిధిలోని శ్రీకర్ ఫంక్షన్ హాల్ నందు సోమవారం, బ్రాహ్మణపల్లె గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి లీడర్ మూవీ గంగిరెడ్డి మౌళి జయసుధ లు ప్రత్యేక ఆహ్వానం మేరకు పులివెందుల మున్సిపల్ ఇంచార్జి వైయస్ మనోహర్ రెడ్డి మాజీ పులివెందుల మున్సిపల్ చైర్మన్ మల్లెపు వరప్రసాద్, పులివెందుల పట్టణ అధ్యక్షుడు ఆల్ గంగాధర్ రెడ్డి, బ్రాహ్మణపల్లె మాజీ కౌన్సిలర్ మూలి మహేశ్వర్ రెడ్డి,లు వివాహ వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులైన, గంగా కీర్తిని పెళ్లి కుమారుడు విష్ణువర్ధన్ రెడ్డి లను నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వచనాలు అందించారు. అనంతరం వివాహ వేడుకల్లో వైయస్ మనోహర్ రెడ్డిని వైసీపీ నాయకులను పలువురు ఆప్యాయంగా పలకరించగా వారితో కొంత సమయం గడిపి వివాహ వేడుకల్లో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో వివాహ బంధుమిత్రులు వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మిట్టమల్లేశ్వరునికి విశేష పూజలు

**పులివెందుల అర్బన్ కదిలించే వార్త సెప్టెంబర్ 7 :**



పులివెందుల పట్టణలోని గుంత బజార్ సమీపంలో ఉన్న ఎంతో పురా తనమైన ప్రసిద్ధిగాంచిన శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో శ్రావణమాసం సోమవారాన్ని పురస్కరించుకొని శ్రీ మిట్టమల్లేశ్వరుని విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా తెల్లవారుజామున నుం డి స్వామి వారికి ప్రధాన అర్చకులు రుద్ర, శివ స్వాముల ఆధ్వ ర్యంలో స్వామివారికి పంచా మృత అ భిషేకం, భస్మాభిషేకం, సహస్ర నామ అష్టోత్తర శతనామావళి, భీష్మాభిషేకం, లిం గా ష్టకం తదితర పూజా కైకర్యాల అనంతరం మిట్ట మల్లేశ్వరుడు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శ నమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు మాట్లాడుతూ శివాలయం లో ప్రతిరోజు విశేష పూజలు ధూప, దీప, నైవేద్యాలు, ఘనం గా నిర్వహించడం జరు గుతోందని అన్నారు. శ్రావణ మాసం సోమవారాన్ని పురస్కరిం చుకొని ఆలయానికి పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని పరమశివునికి ఎంతో నమ్మకంతో భక్తి శ్రద్ధలతో మొక్కలు చెల్లించి విశేష పూజలు నిర్వ హించడం జరిగిందన్నారు. అనంతరం అనంతరం ఆలయ నిర్వా హకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు, భక్తులు, ఎండోమెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నరు.

## శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా పోలీస్ యాక్ట్ సెక్షన్ 30 అమలు

**-పులివెందుల సబ్‌డివిజన్‌లో సెప్టెంబర్ 30 వరకు 30 పోలీస్ యాక్ట్ అమలు**
**-డీఎస్పీ బి.మురళి**

**పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 7 :**



పులివెందుల సబ్‌డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా 1861 పోలీస్ యాక్ట్ సెక్షన్ 30 అమలులో ఉంటుందని పులివెందుల డివిజనల్ పోలీస్ అధికారి (డీఎస్పీ) బి.మురళి ఒక ప్రకటనలో తెలిపారు.సబ్‌డివిజనల్ మేజిస్ట్రేట్ ఆమోదంతో జారీ చేసిన ఈ ఉత్తర్వులు సెప్టెంబర్ 1 నుండి సెప్టెంబర్ 30, 2026 వరకు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలు,ఇతర సంస్థలు,ప్రజా సంఘాలు నిర్వహించే సభలు, సమావేశాలు,ర్యాలీలు, ఊరేగింపుల వల్ల శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా,ప్రజా ఆస్తులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.బహిరంగ ప్రదేశాల్లో ఎలాంటి సభలు, సమావేశాలు,ధర్నాలు లేదా ఊరేగింపులు నిర్వహించాలనుకున్నా నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల వద్ద ముందుగానే లిఖితపూర్వక అనుమతి తీసుకోవాలని నిబంధనలు అతిక్రమించి అనుమతి లేకుండా కార్యక్రమాలు నిర్వహిస్తే వారిపై పోలీస్ యాక్ట్ సెక్షన్ 30 ప్రకారం చట్టపరమైన కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హెచ్చరించారు.

# కమల్ అమృత్ వాణి-251



ధైర్యేణ ధార్యతే చిత్తం శనైః కార్యం ప్రసిధ్యతి ।
అతిశీఘ్రేణ యత్నేన సిద్ధిః సర్వత్ర నో భవేత్ ॥
తాత్పర్యం.
ప్రతి కార్యానికీ తనదైన సమయం ఉంటుంది. విత్తనం నాటిన వెంటనే వృక్షమై ఫలించదు. అలాగే మన ప్రయత్నానికి కూడా ఫలితం రావడానికి కొంత సమయం, సహనం అవసరం.
అత్యుత్సాహంతో తొందరపడితే
మంచి కార్యం కూడా తప్పుదారిపట్టవచ్చు.
నిలకడైన ప్రయత్నం, సరైన సమయం కలిసినప్పుడు
విజయం సహజంగానే మన తలుపు తడుతుంది.

-కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

## విభూత్యలంకారంలో దర్శనమిచ్చిన నందీశ్వరుడు

-శ్రావణ సోమవారం సందర్భంగా నందిపల్లె నందీశ్వరాలయంలో విశేష పూజలు

వేంపల్లె సెప్టెంబర్ 7 (కదిలించే వార్త):



పవిత్ర శ్రావణ మాసం సందర్భంగా నందిపల్లెలోని శ్రీ నందీశ్వరస్వామి ఆలయంలో సోమవారం విశేష పూజలు, మహాన్యాసపూర్వక రుద్రాభిషేకాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారిని విభూత్యలంకారంలో భక్తులకు దర్శనమిచ్చేలా ప్రత్యేకంగా అలంకరించారు. శివలింగానికి విభూతి రేఖలు, సుగంధ పుష్పాలు, మల్లెలు, కనకాంబరాల దండలతో చేసిన అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. శ్రావణ సోమవారం కావడంతో ఉదయం నుంచే పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి నందీశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో మార్మోగింది. భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. విభూత్యలంకారంలో కొలువుదీరిన నందీశ్వరస్వామిని దర్శించుకుని భక్తులు ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు. శ్రావణ మాసంలో ప్రతి సోమవారం ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## కనపడలేదా? వినపడలేదా?

-స్వర్ణ గ్రామ, వార్డు ఉద్యోగుల ఆత్మఘోష ర్యాలీ



కడప సెప్టెంబర్ 7 కదిలించే వార్త :

నోషనల్ ఇంక్రిమెంట్ వెంటనే మంజూరు చేసి ఏ ఏ ఎస్ తక్షణమే అమలు చేయాలి, జీవో ఎంఎస్ నెం 11 వెంటనే రద్దు చేయాలని స్వర్ణ గ్రామ వార్డు సచివాలయాల కడప జిల్లా ప్రెసిడెంట్ వరప్రసాద్ జనరల్ సెక్రెటరీ నాగార్జున వర్కింగ్ ప్రెసిడెంట్ శివ లు డిమాండ్ చేశారు. సోమవారం ఈ సందర్భంగా కడప నగరం మహావీర్ సర్కిల్ నుంచి స్వర్ణ గ్రామ వార్డు సచివాలయాల ఆత్మఘోష ర్యాలీతో నినాదాలు చేస్తూ కలెక్టరేట్ వద్దకు చేరుకొన్ని సెల్ఫోన్ లైటింగ్ పట్టుకొని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. స్వర్ణ గ్రామ వార్డు సచివాలయాల ఉద్యోగుల ప్రత్యేక ప్రధాన డిమాండ్లు నోషనల్ ఇంక్రిమెంట్లు వెంటనే మంజూరు చేయాలి. ఏఏఎస్ తక్షణమే అమలు చేయాలి. ప్రొబేషన్ ఆలస్యమైన నెలల కాలానికి ఎరియర్స్ వెంటనే మంజూరు చేయాలి. ప్రతి ఉద్యోగికి కనీస మూలవేతనం రూ. 30,000/- తగ్గకుండా ప్రమోషన్ ఛానల్ కలిపించాలి. జి ఓ. ఎంఎస్ . నెం. 11 ను వెంటనే రద్దు చేయాలి. మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు రావలసిన అన్ని ప్రయోజనాలు 3 నెలల లోపు అందించి కుటుంబంలో ఒక్కరికి కారుణ్య నియామక ప్రక్రియ పూర్తిచేయాలి. జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ ఎస్ జి ఎస్ డబ్ల్యూ ఉద్యోగ సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జనరల్ సెక్రెటరీ నాగార్జున మాట్లాడుతూ ప్రభుత్వం సచివాలయం ఉద్యోగులని చర్చలకు పిలిచి చర్చలు సఫలం చేయకపోతే కడప వేదికగా రాయలసీమ జిల్లాలన్నీ కలుపుకొని ఉద్యమం ఉదృతం చేస్తామన్నారు. వై.యస్.ఆర్. కడప జిల్లా, వివిధ మండలాల ఎస్ జి ఎస్ డబ్ల్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రతిభావంతులకు నగదు పురస్కారాలు



కడప సెప్టెంబర్ 7 కదిలించే వార్త :

కడప నగరంలోని ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ కడప బ్రాంచ్ నందు సోమవారం నగదు పురస్కారాల పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ డైరెక్టర్ పి. నారాయణస్వామి, కె. నిర్మల లు హాజరై ప్రతిభ కలిగిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మా బ్రాంచ్ సభ్యుల పిల్లలను వారి విద్యా ప్రతిభకు ప్రోత్సహించే ఉద్దేశంతో నగదు పురస్కారాల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడిందన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 13 మంది విద్యార్థులకు నగదు పురస్కారాలు అందించామన్నారు వారిలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు నలుగురు మరియు 9 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులు ప్రశంసా పత్రాలతో పాటు నగదు పురస్కారాలు అందజేయడం జరిగిందన్నారు. మా బ్రాంచ్ నందు ఉన్న ఖాతాదారుల పిల్లలను వారి లోని ప్రతిభను వెలికి తీసేందుకు వారిని ప్రోత్సహిస్తూ ముందుకు తీసుకు వెళ్లేందుకు ఇటువంటి నగదు పురస్కారాలు అందిస్తున్నామని తెలిపారు. అనంతరం జోనల్ మేనేజర్ వి. బంగారు బాబు మాట్లాడుతూ ఖాతాదారులతో మంచి సంబంధాలు ఉండాలని ప్రతి సంవత్సరం ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖాతాదారులు వారి పిల్లలు ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ సిబ్బంది పాల్గొన్నారు.

## యువ కుమార్ రెడ్డి దంపతులకు పెళ్లిరోజు సందర్భంగా టిడిపి అధ్యక్షుడు శుభాకాంక్షలు తెలిపారు

తిరుపతి కదిలించే వార్త 7 సెప్టెంబర్ :



తిరుపతిలో తన నివాసం వద్ద యువ కుమార్ రెడ్డి దంపతులకు టిడిపి మండల అధ్యక్షుడు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు రాష్ట్ర ఫోటోగ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ సెక్రటరీ ప్రవీణ్ కుమార్ శుభాకాంక్షలు చెప్పారు యువ కుమార్ రెడ్డి సతీమణి ధనలక్ష్మి. కుమారుడు దిలీప్ కుమార్. కుమార్తెపౌరుష లక్ష్మి . కుటుంబ సభ్యులు ఈశ్వరి. గోవర్ధన్ రెడ్డి బావమరుదులు సుధాకర్ రెడ్డి. ప్రభాకర్ రెడ్డి. కేసుల్ రెడ్డి . పెళ్లి శుభాకాంక్షలు తెలియజేశారు

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

-శ్రీమతి లత సేవలు అభినందనీయం..

-రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక చేయాలని విజ్ఞప్తి

వేంపల్లె సెప్టెంబర్ 7 (కదిలించే వార్త ):

కలిశెట్టి సుబ్రహ్మణ్యం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయురాలిగా సేవలందిస్తున్న శ్రీమతి లత సెప్టెంబర్ 5న కలెక్టరేట్ సభాభవనంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న సందర్భంగా పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల సమక్షంలో లతను దుశ్శాలువా, పూలమాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఒక గృహిణిగా, ఉపాధ్యాయురాలిగా, పాఠ్యాంశాల రచయితగా, సాంస్కృతిక కార్యక్రమాల్లో తనదైన ప్రతిభను చాటుకుంటూ శ్రీమతి లత పలువురికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఆమె సేవలను గుర్తించి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక చేయడం పాఠశాలకు గర్వకారణమని పేర్కొన్నారు. పాఠశాలను ఒక కుటుంబంలా, సహోద్యోగులను కుటుంబ సభ్యులుగా, విద్యార్థులను తమ పిల్లలుగా భావిస్తూ వారి సర్వతోముఖ అభివృద్ధికి లత అహర్నిశలు కృషి చేస్తున్నారని ఉపాధ్యాయులు కొనియాడారు. బోధనతో పాటు సాంస్కృతిక, సృజనాత్మక కార్యక్రమాల్లోనూ ఆమె చురుకైన పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. లత సేవలను అధికారులు మరింతగా గుర్తించి, రాబోయే సంవత్సరంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక చేయాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారుఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం శ్రీమతి లత సేవలు అభినందనీయం.. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక చేయాలని విజ్ఞప్తి వేంపల్లె సెప్టెంబర్ 7 (కదిలించే వార్త): కలిశెట్టి సుబ్రహ్మణ్యం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయురాలిగా సేవలందిస్తున్న శ్రీమతి లత సెప్టెంబర్ 5న కలెక్టరేట్ సభాభవనంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న సందర్భంగా పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల సమక్షంలో లతను దుశ్శాలువా, పూలమాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఒక గృహిణిగా, ఉపాధ్యాయురాలిగా, పాఠ్యాంశాల రచయితగా, సాంస్కృతిక కార్యక్రమాల్లో తనదైన ప్రతిభను చాటుకుంటూ శ్రీమతి లత



పలువురికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఆమె సేవలను గుర్తించి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక చేయడం పాఠశాలకు గర్వకారణమని పేర్కొన్నారు. పాఠశాలను ఒక కుటుంబంలా, సహోద్యోగులను కుటుంబ సభ్యులుగా, విద్యార్థులను తమ పిల్లలుగా భావిస్తూ వారి సర్వతోముఖ అభివృద్ధికి లత అహర్నిశలు కృషి చేస్తున్నారని ఉపాధ్యాయులు కొనియాడారు. బోధనతో పాటు సాంస్కృతిక, సృజనాత్మక కార్యక్రమాల్లోనూ ఆమె చురుకైన పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. లత సేవలను అధికారులు మరింతగా గుర్తించి, రాబోయే సంవత్సరంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక చేయాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

# ట్రిపుల్ఐటీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవలు ప్రశంసనీయం

-గండి క్షేత్రంలో భక్తులకు సేవలందించిన ఆర్కే వ్యాలీ ట్రిపుల్ఐటీ విద్యార్థులు

వేంపల్లె సెప్టెంబర్ 7 (కదిలించే వార్త) :




గండి క్షేత్రంలో వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ అంజనేయస్వామి ఉత్సవాలకు తరలివచ్చిన భక్తులకు ఆర్కే వ్యాలీ ట్రిపుల్ఐటీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అందించిన సేవలు ప్రశంసనీయమని ట్రిపుల్ఐటీ డైరెక్టర్ ఆచార్య జి. విజయ ప్రకాష్ పేర్కొన్నారు. శనివారం ట్రిపుల్ఐటీకి చెందిన జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్ 1, 9కు చెందిన వాలంటీర్లు గండి క్షేత్రంలో భక్తులకు వివిధ సేవలు అందించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్యూ లైన్ల క్రమబద్ధీకరణ, మంచినీటి పంపిణీ, ట్రాఫిక్ నిర్వహణలో వాలంటీర్లు చురుగ్గా పాల్గొని తమ వంతు సహకారం అందించారు. భక్తుల రద్దీ సమయంలో క్యూలైన్లను క్రమబద్ధీకరిస్తూ, మంచినీటి కోసం ఇబ్బందులు పడకుండా చర్యలు చేపట్టడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణలో పోలీసులకు సహకరించారు. విద్యార్థులు చదువుతో పాటు సమాజ సేవలోనూ ముందుండటం అభినందనీయమని డైరెక్టర్ ఆచార్య జి. విజయ ప్రకాష్ అన్నారు. సమాజ సేవే ధ్యేయంగా విద్యార్థులు సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా సామాజిక బాధ్యతను చాటుతున్నారని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చురుగ్గా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ జె. దీప్తి, యూనిట్ 1 కార్యక్రమాధికారి (పీవో) డి. రమేష్ కైలాస్, యూనిట్ 9 కార్యక్రమాధికారి (పీవో) ఆర్. పవన్ కుమార్ పాల్గొన్నారు.

# టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన లీడర్‌షిప్ కాంక్లేవ్‌లో పాల్గొన్న బద్వేల్ టిడిపి ఇన్చార్జి, డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్య నారాయణరెడ్డి

కడప సెప్టెంబర్ 7 కదిలించే వార్త :

మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన రెండు రోజుల లీడర్‌షిప్ కాంక్లేవ్‌లో గద్వేల్ టిడిపి ఇంచార్జ్ డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమర్థవంతమైన నాయకత్వంతో ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని, అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనకు సమ ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగాలని దిశానిర్దేశం చేశారు. టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేష్ కూడా పార్టీ నాయకత్వాన్ని మరింత బలోపేతం చేయడం, క్షేత్రస్థాయిలో ప్రజలకు మరింత చేరువ కావడం, పార్టీ--ప్రభుత్వం మధ్య సమన్వయంతో పనిచేయడం వంటి అంశాలపై నాయకులకు మార్గనిర్దేశం చేశారు. రెండు రోజుల పాటు జరిగే ఈ కాంక్లేవ్‌లో నాయకత్వ అభివృద్ధి, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలు, సుపరిపాలన, రాజకీయ కమ్యూనికేషన్, స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధత తదితర అంశాలపై చర్చలు, శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కాంక్లేవ్‌లో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పొలిట్‌బ్యూరో సభ్యులు, జోనల్ ఇన్‌చార్జ్‌లు, నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జిలు, పార్లమెంట్ పరిశీలకులు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# సెటిల్ కోర్టుకు ఫ్లోర్ మ్యాట్ ఏర్పాటు చేయాలి

-ఆర్ ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర డిమాండ్

కడప సెప్టెంబర్ 7 కదిలించే వార్త :

రాజంపేట పట్టణంలో ఉన్న ఇండోర్ స్టేడియం షటిల్ కోర్టు కు సంబంధించిన ఫ్లోర్ మేట్ ఏర్పాటు చేయాలని. రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ ( ఆర్ ఎస్ యు ) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పీజీర్స్ కార్యక్రమంలో డిఆర్ఓ మల్లికార్జున్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర మాట్లాడుతూ రాజంపేట పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువత వివిధ క్రీడలు ఆడేందుకు వస్తున్నారని తెలిపారు. అయితే సెటిల్ కోర్టులో సరైన ఫ్లోర్ మ్యాట్ లేకపోవడం వల్ల ఆటలు ఆడే సమయంలో కాళ్లకు తీవ్ర నొప్పులు రావడంతో పాటు పలువురు విద్యార్థులు, యువత అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. క్రీడలను ప్రోత్సహించడం ద్వారా విద్యార్థులు, యువత శారీరకంగా మరియు మానసికంగా ఆరోగ్యంగా ఉండే అవకాశం ఉందన్నారు. అయితే క్రీడా మైదానంలో కనీస సౌకర్యాలు లేకపోవడం క్రీడాకారులకు ఇబ్బందికరంగా మారిందని తెలిపారు. కావున కడప జిల్లా కలెక్టర్ గారు వెంటనే స్పందించి రాజంపేట ఇండోర్ స్టేడియం పరిధిలోని సెటిల్ కోర్టులో నాణ్యమైన ఫ్లోర్ మ్యాట్ ఏర్పాటు చేసి, విద్యార్థులు మరియు యువతకు మెరుగైన క్రీడా సౌకర్యాలు కల్పించాలని రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ ( ఆర్ ఎస్ యు ) తరపున విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్



ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు జస్వంత్ కుమార్. జిల్లా సహాయ కార్యదర్శి వంశి తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ కడప విభాగ్ కన్వీనర్‌గా యర్రబల్లి అభిలాష్...

కడప, సెప్టెంబర్-7 కదిలించే వార్త :

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో మచిలీపట్నంలో సెప్టెంబర్ 4,5 తేదీల్లో నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో కడప--అన్నమయ్య రెండు జిల్లాల విభాగ్ కన్వీనర్‌గా యర్రబల్లి అభిలాష్ ను నియమించారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం, విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాల పెంపొందింపు, విద్యారంగంలో నెలకొన్న సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ అభిలాష్ ఏబీవీపీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. విద్యార్థుల హక్కుల కోసం పలు కార్యక్రమాలు, ఉద్యమాల్లో చురుకుగా పాల్గొంటూ సంస్థ బలోపేతానికి కృషి చేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన విభాగ్ కన్వీనర్ అభిలాష్ మాట్లాడుతూ.. కడప, అన్నమయ్య జిల్లాల పరిధిలో ఏబీవీపీ కార్యకలాపాలను మరింత విస్తృతం చేయడం, విద్యార్థులను సంఘటితం చేయడం, విద్యార్థుల సమస్యలపై ఉద్యమాలను బలోపేతం చేయడం తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన ఏబీవీపీ రాష్ట్ర శాఖకు, సంభాగ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాయి సత్యనారాయణ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. 2018 నుంచి ఏబీవీపీలో పనిచేస్తున్నానని, గతంలో పోరుమామిళ్ల నగర కార్యదర్శిగా, బద్వేలు భాగ్ కన్వీనర్‌గా, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా, కడప జిల్లా కన్వీనర్‌గా, రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్‌గా వివిధ బాధ్యతలు నిర్వహించినట్లు అభిలాష్ తెలిపారు. ప్రస్తుతం కడప--అన్నమయ్య



జిల్లాల విభాగ్ కన్వీనర్‌గా బాధ్యతలు అప్పగించడం సంతోషంగా ఉందన్నారు. విభాగ్ పరిధిలోని విద్యారంగ సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# ఆశాల సమస్యలు పరిష్కరించాలి. కనీస వేతనం 26,000 ఇవ్వాలి.

కడప సెప్టెంబర్ 7 కదిలించే వార్త:

ఆశా కార్యకర్తల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏపీ ఆశా వర్కర్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షులు గుంటి వేణుగోపాల్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కడప ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీమతి నిధి మీనాను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో గుంటి వేణుగోపాల్ మాట్లాడుతూ ఆశా కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని కోరారు. జాతీయ, పండుగ సెలవులతో పాటు వేతనంతో కూడిన క్యాజువల్ సెలవులు, చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో మరణించిన ఆశా కార్యకర్తల కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఆశాలతో సంబంధంలేని పనులు చేయిస్తూ అధికారులు ఒత్తిడి చేస్తున్నారని, దీనిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా అధ్యక్షురాలు యు. మరియమ్మ మాట్లాడుతూ వితంతు ఆశాలకు వితంతు పింఛన్, సర్వీసులో మరణించిన వారికి అంత్యక్రియల ఖర్చుల కింద రూ.15 వేలు, రూ.1.50 లక్షల ఆర్థిక సహాయం అందించాలని కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి సి. అమ్ములు, నగర అధ్యక్షురాలు ఏ. లక్ష్మీనరసమ్మ, నాయకులు భార్గవి, భారతి, లక్ష్మి, సరోజ, ఆదిలక్ష్మి, నాగలక్ష్మి, పెద్దక్క తదితరులు పాల్గొన్నారు.



# సొంత ఖర్చులతో బాటలు సరిచేసుకుంటున్న రైతులు

-ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూపులు..
-రూ.509 చొప్పున చందాలు వేసుకుని రైతులే బాటల మరమ్మతులు

వేంపల్లె సెప్టెంబర్ 7 (కదిలించే వార్త) :




వేంపల్లె మండలంలోని బొక్కలంక దారి గుండా వెళ్లే పంట పొలాలు, తోటలకు సంబంధించిన బాటలు అధ్వానంగా మారడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాకపోకలకు అనువుగా బాటలు లేకపోవడంతో వ్యవసాయ పనులకు వెళ్లడం, పంటలను తరలించడం కష్టంగా మారింది. అధికారుల నుంచి తగిన సహాయం అందకపోవడంతో ఇక ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూడకుండా రైతులే స్వయంగా ముందడుగు వేశారు. ఈ ప్రాంతంలో సుమారు 400 నుంచి 500 ఎకరాల వరకు వ్యవసాయ భూములు ఉన్నట్లు రైతులు తెలిపారు. ప్రధానంగా అరటి, నిమ్మ, చీనా తదితర తోట పంటలను అధికంగా సాగు చేస్తున్నారు. తోటలపై ఆధారపడి అనేక మంది రైతులు జీవనం సాగిస్తున్నారు. ఇంత విస్తారమైన సాగు భూములకు వెళ్లే ప్రధాన బాటలు మాత్రం ఏళ్లుగా సరైన నిర్వహణకు నోచుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత కొంతకాలంగా బాటలు దెబ్బతినడంతో పాటు ఇరువైపులా ముళ్ల పొదలు పెరిగిపోయాయి. దీంతో రైతులు పొలాలు, తోటలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ట్రాక్టర్లు, వ్యవసాయ యంత్రాలు, పంట రవాణా వాహనాలు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. వర్షాలు కురిసిన సమయంలో బాటలు మరింత అధ్వానంగా మారి పరిస్థితి దయనీయంగా ఉంటోందని రైతులు పేర్కొన్నారు.సమస్యకు తాత్కాలిక పరిష్కారం చూపేందుకు రైతులంతా ఏకమయ్యారు. ఒక్కొక్క రైతు రూ. 509 చొప్పున చందాలు వేసుకుని ప్రోక్లెయిన్ (జేసీబీ)ను ఏర్పాటు చేశారు. జేసీబీ సహాయంతో బాటకు అడ్డుగా ఉన్న ముళ్ల పొదలను తొలగించి, మార్గాన్ని చదును చేయించారు. ప్రభుత్వ శాఖలు చేయాల్సిన పనిని రైతులే తమ సొంత డబ్బులతో చేయించుకోవాల్సి రావడం బాధాకరమని వారు పేర్కొన్నారు.అరటి, నిమ్మ, చీనా వంటి తోట పంటలు దిగుబడికి వచ్చిన సమయంలో వాటిని మార్కెట్లకు తరలించేందుకు రహదారులు సక్రమంగా ఉండటం ఎంతో అవసరమని రైతులు చెబుతున్నారు. బాటలు దెబ్బతినడంతో వాహనాలు రావడానికి ఇబ్బందులు ఏర్పడి, పంట రవాణాలో ఆలస్యం జరుగుతోందని తెలిపారు. అత్యవసర సమయంలో వైద్య సేవలు, ఇతర అవసరాల కోసం కూడా ఈ బాటలపైనే ఆధారపడాల్సి వస్తోందని చెప్పారు.బొక్కలంక దారి గుండా వెళ్లే పంట పొలాలు, తోటలకు సంబంధించిన బాటలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని రైతులు కోరుతున్నారు. సుమారు 400--500 ఎకరాల సాగు భూములకు ఉపయోగపడే ఈ మార్గాలకు అవసరమైన నిధులు కేటాయించి శాశ్వతంగా రహదారి నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. తాము సొంత ఖర్చులతో తాత్కాలికంగా బాటను సరిచేసుకున్నామని, ఇకనైనా అధికారులు స్పందించి రైతుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

# నగరపాలక సంస్థకు 38 వినతులు. కమిషనర్ ఎం.జయకృష్ణ.

తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 7 సెప్టెంబర్ :



తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 32 వినతులు వచ్చాయని కమిషనర్ ఎం.జయకృష్ణ తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫోన్ ద్వారా 12 మంది, కార్యాలయంకు నేరుగా వచ్చి 26 మంది వినతులు సమర్పించి తమ సమస్యలు తెలిపారు. శివజ్యోతి నగర్ లో రోడ్డులో యూడీఎస్ కాలువలు, సిసి రోడ్డు ఏర్పాటు చేయాలని, టిడిఆర్ బాండ్లు ఇప్పించాలని, ఎమ్మార్ పల్లి టీటిడి ప్లాట్స్ లో తెలుగుగంగ నీరు సక్రమంగా రావడం లేదని, ప్రకాశం పార్కు నందు వాకింగ్ ట్రాక్ మరమ్మతులు చేయించాలని, శ్రీనివాసపురంలో ఉన్న వేస్ట్ షాప్ వలన ఇబ్బందిగా ఉంది పరిష్కరించాలని, మంచాల వీధిలో తెలుగుగంగ లైన్ కొరకు తవ్విన కాలువలు పూడ్చాలని, ఎన్.జి.ఓ. కాలనీలో రోడ్లపై పార్కింగ్ ఎక్కువయ్యిందని, కపిలతీర్థం కాలువలో పిచ్చి మొక్కలు ఎక్కువ కావడం వలన దోమలు ఎక్కువగా ఉన్నాయి పరిష్కరించాలని, పాత మునిసిపల్ ఆఫీస్ వద్ద ట్రాఫిక్ సిగ్నల్స్ పనిచేయలేదు పరిష్కటించాలని, ప్రజల నుండి వచ్చిన సమస్యలను ఆయా విభాగాల అధికారులకు పంపి చర్యలు చేపడతామని కమిషనర్ తెలుపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, రెవిన్యూ ఆఫీసర్ సేతు మాధవ్, ఏసీపీ లు పార్వతి ప్రియ, మూర్తి, మేనేజర్ హసీమ్, శానిటరీ సూపర్వైజర్లు చెంచయ్య, సుమతి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రీ క్వార్టర్ ఫైనల్స్‌లో హోరాహోరీ పోరు.. క్వార్టర్ ఫైనల్స్‌కు కత్తె కొట్టాల, హిందూపూర్ ఇండియన్ స్టార్స్

-ఆర్డీటీ మైదానంలో ఉత్కంఠభరితంగా సాగిన అటల్ బిహారీ వాజ్‌పాయ్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ సీజన్-3

ధర్మవరం, కదిలించే వార్త, సెప్టెంబర్ 07:--




ధర్మవరం పట్టణంలోని ఆర్డీటీ మైదానంలో నిర్వహిస్తున్న అటల్ బిహారీ వాజ్‌పాయ్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ సీజన్-3లో భాగంగా సోమవారం జరిగిన ప్రీ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లు క్రికెట్ అభిమానులను అలరించాయి. టోర్నమెంట్ కీలక దశకు చేరుకోవడంతో గెలుపే లక్ష్యంగా నాలుగు జట్లు బరిలోకి దిగగా, రెండు మ్యాచ్‌లు కూడా హోరాహోరీగా, ఉత్కంఠభరితంగా సాగాయి. చివరి వరకు పోరాడిన జట్లలో కత్తె కొట్టాల, హిందూపూర్ ఇండియన్ స్టార్స్ జట్లు విజయాలను నమోదు చేసి తదుపరి దశకు దూసుకెళ్లాయి. ఈ సందర్భంగా బీజేపీ శ్రీ సత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్ కునిగిరి నీలకంఠ, మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు పోతుకుంట రాజుతో పాటు బీజేపీ నాయకులు పాల్గొని ఆయా జట్ల మధ్య టాస్ వేసి మ్యాచ్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆటగాళ్లను పరిచయం చేసుకుని, కీలక దశలో మరింత క్రీడాస్ఫూర్తితో ఆడి తమ ప్రతిభను చాటుకోవాలని ఆకాంక్షించారు.

-ప్రీ క్వార్టర్ ఫైనల్‌లో కత్తె కొట్టాల జోరు....

తొలి మ్యాచ్‌లో కత్తె కొట్టాల -- ఇండిపెండెన్స్ తాడిమర్రి జట్లు తలపడ్డాయి. మ్యాచ్ ప్రారంభం నుంచే ఇరు జట్ల ఆటగాళ్లు గెలుపే లక్ష్యంగా దూకుడుగా ఆడటంతో పోటీ ఆసక్తికరంగా మారింది. తొలుత బ్యాటింగ్ చేసిన కత్తె కొట్టాల జట్టు నిర్ణీత ఓవర్లలో 123/2 పరుగులు చేసి ప్రత్యర్థి ముందు మంచి లక్ష్యాన్ని ఉంచింది. అనంతరం లక్ష్య ఛేదనకు బరిలోకి దిగిన ఇండిపెండెన్స్ తాడిమర్రి జట్టు గెలుపు కోసం ప్రయత్నించినప్పటికీ 94/4 పరుగులకే పరిమితమైంది. దీంతో కత్తె కొట్టాల జట్టు 29 పరుగుల తేడాతో విజయం సాధించి క్వార్టర్ ఫైనల్‌కు అర్హత సాధించింది. ఈ మ్యాచ్‌లో బ్యాటింగ్‌తో పాటు సమర్థవంతమైన ఆటతీరును కనబరిచి జట్టు విజయానికి కీలకంగా నిలిచిన కత్తె కొట్టాల జట్టు ఆటగాడు భార్గవ్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది.

-రెండో మ్యాచ్‌లో హిందూపూర్ ఇండియన్ స్టార్స్ సత్తా....

రెండో మ్యాచ్‌లో పిటిపి ఫ్రెండ్స్ XI -- హిందూపూర్ ఇండియన్ స్టార్స్ జట్లు తలపడ్డాయి. తొలుత బ్యాటింగ్ చేసిన పిటిపి ఫ్రెండ్స్ ఇ× జట్టు నిర్ణీత ఓవర్లలో 106/7 పరుగులు సాధించింది. అనంతరం 107 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన హిందూపూర్ ఇండియన్ స్టార్స్ జట్టు ఆత్మవిశ్వాసంతో బ్యాటింగ్ చేస్తూ 109/3 పరుగులు సాధించింది. దీంతో హిందూపూర్ ఇండియన్ స్టార్స్ జట్టు 7 వికెట్ల తేడాతో ఘన విజయం నమోదు చేసి తదుపరి దశకు చేరుకుంది. మ్యాచ్‌లో అద్భుతమైన ఆటతీరుతో జట్టు విజయానికి దోహదపడిన హిందూపూర్ ఇండియన్ స్టార్స్ ఆటగాడు అయ్యాజ్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది.

-విజేతలకు అభినందనలు.. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుల ప్రదానం....

ప్రీ క్వార్టర్ ఫైనల్‌లో జరిగిన రెండు మ్యాచ్‌ల అనంతరం అద్భుత ప్రతిభ కనబరిచిన భార్గవ్, అయ్యాజ్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులను అందజేశారు. ఈ అవార్డులను బీజేపీ నాయకులు, సీనియర్ క్రికెట్ క్రీడాకారుల చేతుల మీదుగా అందజేసి విజేత ఆటగాళ్లను అభినందించారు. టోర్నమెంట్ కీలక దశకు చేరుకున్న నేపథ్యంలో ప్రతి మ్యాచ్‌లోనూ గెలుపు కోసం జట్లు వ్యూహాత్మకంగా, సమిష్టి కృషితో ఆడుతున్నాయని నిర్వాహకులు తెలిపారు. దీంతో సీజన్-3లో పోటీ మరింత రసవత్తరంగా మారుతోందని పేర్కొన్నారు.

-క్వార్టర్ ఫైనల్స్‌పై పెరుగుతున్న ఉత్కంఠ....

ప్రీ క్వార్టర్ ఫైనల్స్ విజయాలతో కత్తె కొట్టాల, హిందూపూర్ ఇండియన్ స్టార్స్ జట్లు తదుపరి దశకు చేరుకోవడంతో టోర్నమెంట్‌లో ఉత్కంఠ మరింత పెరిగింది. ఇప్పటివరకు జరిగిన పోటీల్లో తమ సత్తా చాటిన జట్లు తదుపరి దశలో మరింత బలమైన ప్రత్యర్థులను ఎదుర్కొనే అవకాశం ఉండటంతో క్రీడాభిమానుల్లో ఆసక్తి నెలకొంది. అటల్ బిహారీ వాజ్‌పాయ్ గారి స్ఫూర్తితో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్ ద్వారా ధర్మవరం ప్రాంతంలోని యువ క్రీడాకారులకు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు మంచి వేదిక లభిస్తోందని నిర్వాహకులు తెలిపారు. క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ, ఆరోగ్య చైతన్యం, టీమ్ స్పిరిట్, పోటీతత్వం, నాయకత్వ లక్షణాలు పెంపొందించడమే టోర్నమెంట్ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఇక క్వార్టర్ ఫైనల్ దశలో బరిలోకి దిగనున్న జట్ల మధ్య పోటీ మరింత తీవ్రంగా ఉండనుండటంతో, రాబోయే మ్యాచ్‌లు బంతి బంతికీ ఉత్కంఠ.. పరుగుపరుగుకీ ఉత్కంఠ.. వికెట్ వికెట్‌కీ ఉత్కంఠగా సాగనున్నాయని క్రీడాభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# రైతుల సాగునీటి కష్టాలకు మురళీకృష్ణంరాజు చేయూత

-50 వేల ఆర్థిక సాయం
-ఉచితంగా మోటారు ఏర్పాటు

ప్రత్తిపాడు, సెప్టెంబర్ 7 (కదిలించే వార్త) :

ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో పంట పొలాలకు సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గ్రామ పెద్దలు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీ కృష్ణంరాజు దృష్టికి తీసుకెళ్లారు.రైతుల సమస్యపై స్పందించిన ముదునూరి మురళీకృష్ణంరాజు తన వంతు సహాయంగా రూ.50 వేల చెక్కును అందజేశారు.అలాగే తన సొంత ఖర్చులతో ఒక మోటారును ఏర్పాటు చేసి, ధర్మవరం గ్రామ రైతులందరూ అవసరమైన సమయంలో ఉచితంగా మోటారును వినియోగించుకునేలా అందుబాటులో ఉంచాలని సూచించారు.సాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న రైతులకు ఆర్థిక సహాయంతో పాటు మోటారు ఏర్పాటు చేయడానికి ముందుకు రావడం పట్ల గ్రామ పెద్దలు, రైతులు ముదునూరి మురళీకృష్ణంరాజుకు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ముదునూరి సీతారామరాజు, మాజీ వైస్ సర్పంచ్ బొల్లు సీతారామరాజు, ఎంపీటీసీ జువ్వల సుజాత, బాబులు, మాజీ వైస్ సర్పంచ్ జువ్వల సత్యనారాయణ, జువ్వల దొరబాబు, కోలా తాతబాబు, గ్రామ పెద్దలు, తది తరులు పాల్గొన్నారు.



# అవార్డు గ్రహీతను సన్మానించిన తుమ్మలపల్లి రమేష్

-ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన టీ వి ఎస్ రంగారావు కి ఘన సన్మానం

జగ్గంపేట సెప్టెంబర్ 7 (కదిలించే వార్త)




ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ నిర్వహించిన అవార్డులలో జగ్గంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ టీవీఎస్ రంగారావుకి ఉత్తమ ప్రధాన ఉపాధ్యాయుడు అవార్డు వచ్చిన సందర్భంగా జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ పాల్గొని ప్రధానోపాధ్యాయున్ని ఘనంగా సన్మానించారు.అనంతరం అయన మాట్లాడుతూ జగ్గంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా వచ్చినప్పటి నుండి స్కూలును ఎంతో అభివృద్ధి పథంలో నడిపించారని డోనర్స్ ద్వారా స్కూలుకి సంబంధించిన పరికరాలన్నీ సమకూర్చరని అన్నారు.విద్యా బోధనలో క్రమశిక్షణలో స్కూలును ముందుకు నడిపించడంలో ఎనలేని కృషి చేస్తున్నారని వారి యొక్క సేవలను గుర్తించి జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయుల అవార్డు మరియు హిందీ ఉపాధ్యాయులు పద్మావతికి ఉత్తమ ఉపాధ్యాయురాలు రావడం జగ్గంపేట నియోజకవర్గం గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టియు రాష్ట్ర అధ్యక్షుడు పులి ప్రసాద్ కాయల మణికంఠ మాదారపు వీరబాబు కురుమల్ల నాగేశ్వరరావు అడబాల వీరబాబు ఆర్టియు మండల కన్వీనర్ సలాది ప్రభు కుమార్ ఉల్లం కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ ఎస్వీ గోసంరక్షణ ట్రస్ట్‌కు రూ.1.11 కోట్ల భారీ విరాళం

-హైదరాబాద్ బంజారాహిల్స్‌కు చెందిన కుంచాల మధురాం రెడ్డి విరాళం

తిరుమల కదిలించే వార్త 7 సెప్టెంబర్ :



తిరుమల టిటిడి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న శ్రీవేంకటేశ్వర గోసంరక్షణ ట్రస్ట్‌కు హైదరాబాద్ బంజారాహిల్స్‌కు చెందిన ప్రముఖ దాత కుంచాల మధురాం రెడ్డి రూ.1.11 కోట్ల భారీ విరాళాన్ని అందించారు. సోమవారం హైదరాబాద్ క్యాంపు కార్యాలయంలో టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడును కలిసి దాత ఈ విరాళాన్ని అందజేశారు. గోసంరక్షణ, గోసేవకు పెద్దపీట వేస్తున్న టీటీడీకి అండగా నిలిచి, భారీ విరాళం అందించిన దాత శ్రీ కుంచాల మధురాం రెడ్డిని చైర్మన్ బి.ఆర్. నాయుడు అభినందించారు వుల సంరక్షణకు దాతలు అందిస్తున్న సహకారం ఎంతో విలువైనదని, భక్తులు, దాతల సహకారంతో టీటీడీ గోసంరక్షణ కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తుందని తెలిపారు.ద

## జిల్లా పర్యటన తిరుపతికి విచ్చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు సత్య కుమార్ స్వాగతం పలికిన కూటమి నాయకులు



తిరుపతి రూరల్ కదిలించే వార్త 7 సెప్టెంబర్ :

తిరుపతిలో ఘన స్వాగతం పలికిన బిజెపి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ బిజెపి సీనియర్ నాయకులు గుండాల గోపీనాథ్ తిరుపతి నగరపాలక సంస్థ మాజీ డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ బిజెపి నాయకులు నవీన్ రాయల్ రామ్ కుమార్ విధ్వాన్ కస్పా పద్మనాభం కూటమి నాయకులు పాల్గొన్నారు

## రేణిగుంట విమానాశ్రయం నుంచి తిరుమలకు బయలుదేరిన ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్

తిరుపతి రూరల్ కదిలించే వార్త 7 సెప్టెంబర్ :



రేణిగుంట, నెల్లూరు జిల్లా పర్యటన ముగించుకుని రేణిగుంట విమానాశ్రయానికి తిరిగి చేరుకున్న ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ , శ్రీవారి దర్శనార్థం తిరుమలకు బయలుదేరారు. ఈ సందర్భంగా రేణిగుంట విమానాశ్రయంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ & అర్బన్ డెవలప్మెంట్ శాఖ మంత్రి నారాయణ, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవన్ కూటమి నాయకులు తదితరులు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ గారు శ్రీవారి దర్శనార్థం తిరుమలకు బయలుదేరారు.

## స్వచ్ఛ వాయు దివస్ సందర్భంగా అవగాహన ర్యాలీ




అనంతపురం, కార్పొరేషన్, కదిలించే వార్త, సెప్టెంబర్ 07 :

అనంతపురం నగరపాలక సంస్థ, కాలుష్య నియంత్రణ మండలి సంయుక్తంగా స్వచ్ఛ వాయు దివస్ సందర్భంగా స్వచ్ఛమైన గాలి -- నీలి ఆకాశాల దినోత్సవం "Clean Air for Blue Skiesµµ అవగాహన ర్యాలీ కార్యక్రమం కమిషనర్ జస్వంత రావు ఆధ్వర్యంలో నిర్వహించారు.దనగరపాలక సంస్థ కార్యాలయం నుంచి టవర్ క్లాక్ వరకు జరిగిన ర్యాలీలో వాతావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రజలు తీసుకోవాల్సిన చర్యలపై నినాదాల ద్వారా అవగాహన కల్పించారు. ప్రతి వాహనానికి పొల్యూషన్ సర్టిఫికేట్ (PUC) ఉండేలా చూసుకోవాలని, వాహన కాలుష్యాన్ని తగ్గించాలని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమానికి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ షాకీర్ హుస్సేన్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుభాష్ చంద్రబోస్, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ ఐతీ.రాజా రవీంద్రనాథ్ చౌదరి, కాలుష్య నియంత్రణ మండలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శశికళ, ఇన్చార్జ్ అసిస్టెంట్ ఇంజనీర్ ముఖేష్, అందరూ శానిటేషన్ సెక్రటరీలు, అమెనిటీ సెక్రటరీలు, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ సిబ్బంది, మెప్మా సీఎంఎం కాటమయ్య, మెప్మా ఆర్పీలు మరియు కాలుష్య నియంత్రణ మండలి సిబ్బంది తదితరులు హాజరు కావడం జరిగినది.

## రాచపల్లిలో భారీ అన్న సమారాధన కార్యక్రమం

ప్రత్తిపాడు,సెప్టెంబర్ 7 (కదిలించే వార్త)



ప్రత్తిపాడు మండలం రాచపల్లి గ్రామంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకొని గ్రామంలోని ద్వారక నగర్,నంది వీధి ఆలయ ప్రాంతంలో సోమవారం శ్రీకృష్ణ యాదవ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బీసీవై పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గం ఇంచార్జ్ గొంప శివకుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఆలయంలో స్వామివారిని దర్శించుకున్న అనంతరం ఆయన భక్తులతో కలిసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నారు.పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో నైదాన రఘు, బర్ల లోవరాజు, కోన గంగాధర్, శ్రీకృష్ణ యాదవ్ ఆలయ కమిటీ ప్రతినిధులు గింజాల బాబారాందేవ్ యాదవ్, ఇసరపు సత్యనారాయణ, రామాల వీరబాబు, గింజాల సుబ్రమణ్యం, బొట్టా అప్పలరాజు, గింజాల శివాజీ, గింజాల చిట్టిబాబు, స్థానిక నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## వివాహ రిసెప్షన్కు హాజరైన ఉమామహేశ్వర నాయుడు...



కళ్యాణదుర్గం నియోజకవర్గం, కదిలించే వార్త, సెప్టెంబర్ 07 :

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం శెట్టూరు మండలం అనుంపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుడు బాలాజీ ఆహ్వానం మేరకు బాలాజీ వెడ్స్ అంకిత ల వివాహ రిసెప్షన్ కు వరుడి స్వగృహం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కళ్యాణదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు మరియు జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి తలారి సత్యప్ప, జడ్పీటీసీ మంజునాథ్, వీరభద్రప్ప, జిల్లా మైనారిటీ నాయకుడు తంజీల్ భాషా, వీరరెడ్డి, పోతూ కిష్టప్ప, బీసీ సెల్ తాలూకా అధ్యక్షులు విజయ్ కుమార్, బాబూరావు,గౌరయ్య, శీను, సంధ్య రాణి, ప్రకాష్, పెద్దింటి మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

# జగ్గంపేట సచివాలయాల్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ దరఖాస్తుదారులకు ప్రత్యేక ఏర్పాట్లు

-జగ్గంపేటలో పెన్షన్ దరఖాస్తుదారులకు టీడీపీ నేతల సేవా స్ఫూర్తి

-తాగునీరు, టెంట్లు, కుర్చీలతో సౌకర్యాలు






**జగ్గంపేట,సెప్టెంబర్ 7 (కదిలించే వార్త) :**
రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఇవ్వనున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లకు సంబంధించి సెప్టెంబర్ 7 నుంచి 16 వరకు జగ్గంపేట మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో అప్లికేషన్లు స్వీకరిస్తున్న నేపథ్యంలో, దరఖాస్తుల కోసం వస్తున్న వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర కేటగిరీల లబ్ధిదారులకు సౌకర్యవంతంగా ఉండేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.జగ్గంపేట మండల తెలుగుదేశం పార్టీ జీను మణిబాబు ఆధ్వర్యంలో, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు దేవరపల్లి మూర్తి, టౌన్ టీడీపీ అధ్యక్షుడు పాండ్రంగి రాంబాబు సమన్వయంతో ఈ ఏర్పాట్లు చేశారు.దరఖాస్తుదారుల కోసం తాగునీరు, ఎండ తగలకుండా చలవ కోసం టెంట్లు, కూర్చోవడానికి కుర్చీలు ఏర్పాటు చేసి మానవతా దృక్పథాన్ని చాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ – ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందనడానికి ఇదే నిదర్శనమని అన్నారు.ప్రతి అర్హుడికి పెన్షన్ అందేలా కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని, జగ్గంపేటలో ఒక్క అర్హుడు కూడా మిగిలిపోకుండా చూసే బాధ్యత తమదని స్పష్టం చేశారు.

# జగ్గంపేట పద్మనాభ నగర్ లో భక్తిశ్రద్ధలతో వినాయక చవితి పందిరి ముహూర్తం

-ఉత్సవాలకు సర్వం సిద్ధం

-విగ్రహ దాత ఆంధ్రజ్యోతి రిపోర్టర్ ఎస్వీఎస్ నాయుడు కుమార్తె డాక్టర్ మంజూష



**జగ్గంపేట,సెప్టెంబర్ 7 (కదిలించే వార్త) :**
కాకినాడ జిల్లా జగ్గంపేటలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందడి మొదలైంది.ఈ నెల 14న వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణ, పల్లెల్లో వినాయక మండపాల ఏర్పాటుకు భక్తులు సన్నద్ధమవుతున్న వేళ,జగ్గంపేట పద్మనాభ నగర్ లో పందిరి రాట ముహూర్తం ఘనంగా జరిగింది.పద్మనాభ నగర్ లో ప్రతి ఏటా సత్తి సదాశివరెడ్డి ఇంటి వద్ద వినాయక ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా సోమవారం ఉదయం 10:25 గంటలకు శుభ ముహూర్తంలో గణపతి యూత్ కమిటీ ఆధ్వర్యంలో పందిరి రాట ముహూర్తం నిర్వహించారు.ఈ గణపతి నవరాత్రుల మహోత్సవానికి విగ్రహాన్ని సమకూర్చిన దాత జగ్గంపేట రీజినల్ ఆంధ్రజ్యోతి రిపోర్టర్ ఎస్వీఎస్ నాయుడు కుమార్తె డాక్టర్ మంజూష విగ్రహాన్ని అందిస్తున్నారు.స్థానిక ఇంజనీర్ సత్తి సదాశివరెడ్డి, ఎస్వీఎస్ నాయుడు నేతృత్వంలో కాలనీ పెద్దలు, మహిళలు, యువకులు సంయుక్తంగా వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసి, పందిరి పనులకు శ్రీకారం చుట్టారు.భక్తి, ఐక్యత, ఉత్సాహం మేళవించిన ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు, యువత పాల్గొని ఉత్సవాలకు ముందే పండగ వాతావరణాన్ని తీసుకొచ్చారు.పద్మనాభ నగర్ వినాయక ఉత్సవాలు ఈసారి మరింత వైభవంగా జరగనున్నాయని నిర్వాహకులు తెలిపారు.

# కుష్ఠు వ్యాధిని సమూలంగా నిర్మూలించాలి..

-వ్యాధి నిర్ధారణ కోసం ఈనెల 11 తేదీ నుండి 24వ తేదీ వరకు ఇంటింటి సర్వే నిర్వహించండి..

-జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..





**అనంతపురం, వైద్యం, కదిలించే వార్త, సెప్టెంబర్ 07**
కుష్ఠు వ్యాధిని సమూలంగా నిర్మూలించాలని, కుష్ఠు వ్యాధి నిర్ధారణ కోసం ఇంటింటి సర్వే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జాతీయ కుష్ఠు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఈనెల 11 తేదీ నుండి 24వ తేదీ వరకు జిల్లాలోని అన్ని ప్రాథమిక మరియు పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెనింగ్ కార్యక్రమం నిర్వహించడంలో భాగంగా కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కుష్ఠు వ్యాధిని సమూలంగా నిర్మూలించడం కోసం వైద్య ఆరోగ్య శాఖ రాష్ట్రవ్యాప్తంగా క్షేత్రస్థాయిలో వైద్య సిబ్బంది చేత ఇంటింటి సర్వే నిర్వహించి వ్యాధి లక్షణాలు ఉన్న అనుమానిత కేసులను గుర్తించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపి వైద్యుల చేత వ్యాధి నిర్ధారింపజేసి వెంటనే ఉచితంగా ఎండిటి మందులను అందించడం జరుగుతుందన్నారు. తద్వారా కుష్ఠు వ్యాధి వ్యాప్తిని నివారించవచ్చని, అలాగే కుష్ఠు వ్యాధి వల్ల కలిగే అంగవైకల్యంను కూడా నిర్మూలించవచ్చన్నారు. కావున జిల్లాలోని వైద్య సిబ్బంది 11వ తేదీ నుండి 24వ తేదీ వరకు ప్రతిరోజు మీ మీ ప్రాంతాల్లో ప్రతి ఇంటిని సందర్శించి కుష్ఠు వ్యాధి లక్షణాలు ఉన్న వ్యక్తులను గుర్తించి వైద్యం అందించేందుకు అనుకూలంగా వైద్య సిబ్బందికి వైద్య అధికారులు శిక్షణ ఇచ్చి ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంపై ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలని, విస్తృతంగా ప్రచారం చేయాలని, ఐఈసి యాక్టివిటీలను ఎప్పటికప్పుడు నిర్వహించాలన్నారు. అనంతరం కుష్ఠు వ్యాధి నిర్మూలన కార్యక్రమం పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కట్టా వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో విజయలక్ష్మి, డిపిఓ నాగరాజు నాయుడు, జిల్లా కుష్టు నివారణ అధికారి డా.జయలక్ష్మి, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ బాలకొండయ్య, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.గంగాధర్ రెడ్డి, పారామెడికల్ అధికారి నాగన్న, ఆరోగ్య విద్య అధికారి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరం జాబ్ మేళాకు సర్వం సిద్ధం






● ఉద్యోగ అవకాశాలతో ముస్తాబైన ధర్మవరం... రేపే మెగా జాబ్ మేళా

● మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి ప్రత్యేక చొరవతో నిరుద్యోగ యువతకు సువర్ణావకాశం

● గత జాబ్ మేళాలో 2 వేల మందికి పైగా ఉద్యోగాలు... ఈసారి అంతకుమించి భారీగా నిర్వహణ

**ధర్మవరం, కదిలించే వార్త, సెప్టెంబర్ 07:--**
ధర్మవరం నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు విస్తృత స్థాయిలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో, రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్, ప్రత్యేక చొరవతో రేపు (సెప్టెంబర్ 8, మంగళవారం) ధర్మవరంలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళాకు సర్వం సిద్ధమైందని మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు తెలిపారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో, సంస్కృతి సేవా సమితి సహకారంతో నిర్వహించనున్న ఈ మెగా జాబ్ మేళా కోసం ధర్మవరంలోని జచీదీ ఫంక్షన్ హాల్, బత్తలపల్లి రోడ్డులో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు హరీష్ బాబు వివరించారు. జాబ్ మేళాకు హాజరయ్యే నిరుద్యోగ యువతకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేపట్టినట్లు పేర్కొన్నారు.

● ధర్మవరం నియోజకవర్గంలో నిరుద్యోగ యువత ఉండకూడదన్నదే మంత్రి సత్యకుమార్ లక్ష్యం...

మంత్రి సత్యకుమార్ యాదవ్, ధర్మవరం నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత భవిష్యత్తుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని హరీష్ బాబు తెలిపారు. ధర్మవరం నియోజకవర్గంలో నిరుద్యోగ యువత ఉండకూడదు... ప్రతి యువకుడు, యువతి తన విద్యార్హతకు, నైపుణ్యానికి తగిన ఉద్యోగాన్ని సాధించాలి అనే లక్ష్యంతో మంత్రి సత్యకుమార్ యాదవ్ జాబ్ మేళాల నిర్వహణకు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని వివరించారు. ఉద్యోగాల కోసం యువత ఇతర ప్రాంతాలకు వెళ్లి కంపెనీల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, ప్రముఖ కంపెనీలను ధర్మవరానికే తీసుకువచ్చి ఒకే వేదికపై భారీ సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం ఈ మెగా జాబ్ మేళా ప్రధాన ఉద్దేశమని హరీష్ బాబు పేర్కొన్నారు.

● గత జాబ్ మేళాలో 5 వేల మందికి పైగా హాజరు... 2 వేల మందికి పైగా ఉద్యోగాలు....

2025 జనవరి 9న ధర్మవరంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి చొరవతో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు 5 వేల మందికి పైగా యువతీ యువకులు హాజరయ్యారని, అందులో 2 వేల మందికి పైగా ఉద్యోగ అవకాశాలు పొందారని హరీష్ బాబు తెలిపారు. గత జాబ్ మేళాకు యువత నుంచి వచ్చిన అపూర్వ స్పందన, వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు లభించిన నేపథ్యంలో, అదే స్ఫూర్తితో ఈసారి నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాను మరింత భారీ స్థాయిలో, మరిన్ని కంపెనీలు మరియు విస్తృత ఉద్యోగ అవకాశాలతో నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. గత జాబ్ మేళా ధర్మవరం యువతకు మంచి ఫలితాలను అందించింది. అదే స్ఫూర్తితో ఈసారి అంతకంటే మరింత అద్భుతంగా మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నాం. యువత పెద్ద సంఖ్యలో హాజరై తమకు లభించిన అవకాశాలను అందిపుచ్చుకోవాలి అని హరీష్ బాబు పేర్కొన్నారు.

● 100కు పైగా ప్రముఖ కంపెనీలతో ఉద్యోగ అవకాశాలు....

ఈ మెగా జాబ్ మేళాలో 100కు పైగా ప్రముఖ జాతీయ, బహుళజాతి కంపెనీలు పాల్గొంటున్నాయని హరీష్ బాబు తెలిపారు. వివిధ రంగాలకు చెందిన కంపెనీల ప్రతినిధులు నేరుగా అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి, అర్హత కలిగిన వారిని ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నారని వివరించారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, బీ.ఫార్మసీ, డీ.ఫార్మసీ, నర్సింగ్, డిగ్రీ, బీటెక్, పీజీ తదితర విద్యార్హతలు కలిగిన 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు గల నిరుద్యోగ యువతీ యువకులు ఈ జాబ్ మేళాకు హాజరుకావచ్చని తెలిపారు. అభ్యర్థుల విద్యార్హతలు, నైపుణ్యాలు, ఉద్యోగ స్వభావాన్ని బట్టి వివిధ కంపెనీలలో రూ.10 వేల నుంచి రూ.50 వేల వరకు నెలవారీ వేతన అవకాశాలు ఉన్నాయని హరీష్ బాబు వివరించారు.

● రేపే జాబ్ మేళా... యువతకు ఇదొక సువర్ణావకాశం....

సెప్టెంబర్ 8వ తేదీ మంగళవారం ఉదయం 9 గంటలకు ధర్మవరంలోని జచీదీ ఫంక్షన్ హాల్, బత్తలపల్లి రోడ్డులో మెగా జాబ్ మేళా ప్రారంభం కానుందని హరీష్ బాబు తెలిపారు. ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న యువతకు ఇది ఒక గొప్ప అవకాశం. ఒకే వేదికపై 100కు పైగా కంపెనీలను కలుసుకుని తమ అర్హతకు తగిన ఉద్యోగం కోసం ఇంటర్వ్యూకు హాజరయ్యే అవకాశం లభిస్తోంది. ఈ అవకాశాన్ని ఎవరూ నిర్లక్ష్యం చేయకూడదు. ప్రతి నిరుద్యోగ యువకుడు, యువతి జాబ్ మేళాకు హాజరై తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలి అని హరీష్ బాబు పిలుపునిచ్చారు.

● ముఖ్య అతిథిగా జి. సతీష్ రెడ్డి....

ఈ మెగా జాబ్ మేళాకు మాజీ డీఆర్‌డీఓ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గౌరవ సలహాదారు జి. సతీష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని హరీష్ బాబు తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి, భవిష్యత్తులో అందుబాటులో ఉన్న అవకాశాలపై మరింత అవగాహన కల్పించేలా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వివరించారు. అభ్యర్థులు తమ విద్యార్హతల సర్టిఫికెట్ల జిరాక్స్ ప్రతులు, ఆధార్ కార్డు, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు తదితర అవసరమైన పత్రాలను వెంట తీసుకురావాలని తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ముందుగానే నైపుణ్యం (Naipunyam) పోర్టల్ ద్వారా లేదా పోస్టర్‌లోని QR కోడ్‌ను స్కాన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

● అవకాశం మీ ముందుకు వచ్చింది... అందిపుచ్చుకోండి....

మంత్రి సత్యకుమార్ యాదవ్, ధర్మవరం యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే సంకల్పంతో రెండోసారి ఇంత భారీ స్థాయిలో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నారు. గతంలో 5 వేల మందికి పైగా యువత హాజరై, 2 వేల మందికి పైగా ఉద్యోగాలు పొందారు. ఈసారి అంతకంటే ఎక్కువ మంది యువతకు ఉద్యోగ అవకాశాలు లభించేలా ఏర్పాట్లు చేస్తున్నాం. కాబట్టి ధర్మవరం నియోజకవర్గంతో పాటు సమీప ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని హరీష్ బాబు విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాలకు: 8688466361, 9390176421, 9966682246

# ఏలేశ్వరంలో వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

-ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ చొరవతో రూ.40 లక్షల శ్రీవాణి నిధులతో ఆలయ నిర్మాణం





**ఏలేశ్వరం,సెప్టెంబర్ 7 (కదిలించే వార్త) :**
కాకినాడ జిల్లా ఏలేశ్వరం మున్సిపాలిటీలో రూ.40 లక్షల శ్రీవాణి నిధులతో నూతనంగా నిర్మించనున్న వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు.వాసవి సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, పట్టణ టీడీపీ నాయకులుబొదిరెడ్డి గోపి,మూది నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య వేదిక సురేష్ దంపతుల చేతుల మీదుగా శంకుస్థాపన నిర్వహించారు.వేదమంత్రాలతో హోమం నిర్వహించి ప్రత్యేక పూజలు చేపట్టారు. భక్తులు 'వాసవి మాతకు జై' అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ చొరవతో తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి శ్రీవాణి నిధుల ద్వారా రూ.40 లక్షలు మంజూరయ్యేలా కృషి చేసినందుకు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు.ఆలయ నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ వాసవి సేవా సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ఏలేశ్వరం ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు వాగు రాజేష్, వాగు గున్నబాబు, పాబోలు రత్తయ్య, రుచి రమేష్, ఎండగుడి నాగబాబు, బుగత శ్రీను, మణికంఠ, రాకేష్, వాసవి సేవా సంఘ సభ్యులు ప్రగళ్లపాటి కామేష్, అనంతపల్లి శ్రీను, గొల్లపూడి త్రిమూర్తులు, రాతిక్రింది సతీష్, మామిడిపాక సతీష్, కావగంటి మోహన్, వాగు బద్రిస్, వాగు బలరాం, వాగు రమేష్, దేవకి లక్ష్మీనారాయణ, పాబోలు రాజా, పిరాట్ల విస్సు, రవి, పిరాట్ల రాజా తదితర సంఘ సభ్యులు, ఆర్యవైశ్య నాయకులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక దృష్టి సారించాలి





-మండల బిజెపి కార్యవర్గ సమావేశంలో శరకణం రాజు బాబు.

**కిర్లంపూడి, సెప్టెంబర్ 7 (కదిలించే వార్త)**
రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక దృష్టి సారించాలని మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు శరకణం రాజబాబు అన్నారు. మండల బిజెపి కార్యవర్గ సమావేశం మండల కేంద్రమైన కిర్లంపూడి ఏఎన్ఎల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నిర్వహించారు.రాష్ట్ర బిజెపి అధ్యక్షులు, పివిఎన్ మాధవ్ ఆదేశాలతో , కాకినాడ జిల్లా బిజెపి అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు సూచన మేరకు, జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జి కుండల సాయి కుమార్ యాదవ్ ,కిర్లంపూడి మండలం ఇన్చార్జి భీమ్ శంకర్ ఆలోచనలకు అనుగుణంగా,కిర్లంపూడి మండల అధ్యక్షులు శరకణం రాజబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశంలో పలు తీర్మానాలు చేశారు.ప్రధానంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల గురించి చర్చించారు.సెప్టెంబర్ 17 తారీఖున భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా, సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకు జరుపుకునే జయంతి ఉత్సవాలు గురించి,బూత్ స్థాయి నుండి పార్టీ ని బలోపేతం చేయడమే కాకుండా,కొత్తవారిని జాయిన్ చేసుకోవడం గురించి చర్చించారు. ఎవరైనా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి ఆసక్తి ఉన్నవారు ముందుగా తనకు తెలియజేస్తే పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని శరకణం రాజబాబు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు కంటా కాశీ విశ్వనాథం, కాకినాడ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఐవివి సత్యనారాయణమూర్తి, కిర్లంపూడి మండల ప్రధాన కార్యదర్శిలు కోనేటి శ్రీనివాసరావు, మిరియాల వెంకటేష్ , మండల ఉపాధ్యక్షులు కొప్పిశెట్టి జగదీష్, పెదగాడ లోవరాజు, ఇసరపు శివబాబు, జ్యోతుల దుర్గ ప్రసాద్, బోనగిరి కాశీ విశ్వనాథం, మండల ఓబిసి అధ్యక్షులు పెంటకోట సత్యనారాయణ , మండల ఓబిసి ప్రధాన కార్యదర్శి నైదాన రవి, మండల కార్యదర్శిలు కోలా కృష్ణ, దొడ్డారామచంద్ర రావు గారు, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు సుభాకర్, మండల కోశాధికారి బుర్రి విజయకుమార్,మండల యువమోర్చా ప్రధాన కార్యదర్శి యువరాజు,పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాతృ ఆరోగ్య వ్యవస్థ బలోపేతంపై జిల్లా స్థాయి శిక్షణ





**అనంతపురం, వైద్యం, కదిలించే వార్త, సెప్టెంబర్ 07 :**
అనంతపురం: అనంతపురం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో మాతృ ఆరోగ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో జిల్లా స్థాయి క్యాస్కేడ్ శిక్షణ కార్యక్రమం ను సోమవారం ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో స్వస్తి, ఫోగ్సి మరియు అదునా సంస్థలు సంయుక్తంగా ఈ రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి. శిక్షణలో భాగంగా తొలిరోజు మాతృ ఆరోగ్య సేవల నాణ్యతను మెరుగుపరచడం, ప్రసూతి సమయంలో అనుసరించాల్సిన ఉత్తమ వైద్య విధానాలు, ఆరోగ్య సిబ్బంది సామర్థ్యాన్ని పెంపొందించడం వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ఫోగ్సి శిక్షకులు డా. సుచిత్ర మరియు డా. హర్షిత పాల్గొని శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. . రాష్ట్ర సాంకేతిక లీడర్ నాగేంద్ర, స్వస్తి కార్యక్రమం మేనేజర్ శివ కిషోర్, డాక్టర్ స్టెఫీ కోఆర్డినేటర్ విజయ్ కుమార్ పాల్గొన్నారు. తల్లులకు నాణ్యమైన ప్రసూతి సేవలు అందించడం, మాతృ ఆరోగ్య సూచికలను మెరుగుపరచడం మరియు ఆరోగ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడం ఈ శిక్షణ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

# సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో కపాలేశ్వరుని ప్రతిష్ఠ కార్యక్రమం





**అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 07 :**
అనంతపురం జేఎన్టీయూ రోడ్ లోని కైలాస్ ఘాట్లో ఈరోజు తెల్లవారుజామున 3గంటల నుండి 5 గంటల మధ్యలో బ్రహ్మ ముహూర్తంలో కర్కాటక లగ్నంలో ప్రతిష్ఠ కార్యక్రమం జరిగినది జరిగినదని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కైలాస ఘాటులో దేవాలయం ఏమీ లేనందువలన మరణించిన వారి బంధువులు కలెక్టర్ ఆఫీస్ వద్ద దేవాలయం వరకు వెళ్లాల్సి వస్తోంది ఇది చాలా ఇబ్బందికరంగా ఉండడంతో సమస్యను గుర్తించి కైలాస ఘాట్ కాటికాపర్లతో చర్చించి రవికుమార్ అనే వ్యక్తి కాటికాపరి పర్యవేక్షణలో దేవాలయ నిర్మాణం పూర్తికాగా కాకినాడకు చెందిన శ్రీ పీఠం వ్యవస్థాపకులు పూజ గురుదేవులు శ్రీ శ్రీ పరిపూర్ణానంద స్వామి ఆశీర్వాదంతో ఆయన సూచన మేరకు కపాలేశ్వరుడు అనే నామకరణం చేసి కాశీ నుండి శివలింగాన్ని తెప్పించి ప్రతిష్ఠించమని ఈ శివలింగం కొరకు ప్రతిష్ఠ కొరకు దాదాపు లక్ష 6 వేల రూపాయలు మాతృమూర్తి ఆర్థిక సాయం అందించారని ఈ



శివలింగం ప్రత్యేకత ఏమనగా బ్రహ్మసూత్రంతో ఉండడం విశేషం అందులోనూ ఆయన నివాసం అయినటువంటి పరమేశ్వరి నివాసమైన స్మశానంలో ఈ దేవాలయం ఉండడం ఎంతో విశేషమని ఇకనుంచి ప్రతి మాస శివరాత్రికి ఇక్కడ రుద్రాభిషేకం జరుగుతోంది ఆయన తెలిపారు. ఈ ప్రతిష్ఠ కార్యక్రమం దేవరకొండ బాలాజీ శర్మ పర్యవేక్షణలో చిన్మయ మిషన్ ఇంచార్జ్ స్వామి శ్రీ ఆత్మవిధానం సరస్వతి వారి చేతుల మీదుగా శివలింగ



ప్రతిష్ఠ గోపురం కలిసి ప్రతిష్ఠ కార్యక్రమాలు జరిగాయి అనంతరం నారాయణ సేవ జరిగినది ఈ దేవాలయం నిర్మాణానికి రవికుమార్ కుల్లాయప్ప సుబ్బు ధనుష్ తదితరులు తదితరులు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సాయి ట్రస్ట్ బృందం రాఘవేంద్ర రాజశేఖర్ సుప్రజ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఈనెల 8, 9వ తేదీల్లో ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ తెగల రాష్ట్ర కమిషన్ ఛైర్మన్ సొల్ల బొజ్జిరెడ్డి జిల్లా పర్యటన..

**-ఛైర్మన్ తో పాటు 5 మంది సభ్యులు పి..వెంకటప్ప, జి.సునీత, కె.లక్ష్మీ, కె.సాయిరాం, కె.మల్లేశ్వరరావు జిల్లాకు రాక..**

**-జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..**

**అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, సెప్టెంబర్ 07 :**
ఈనెల 8, 9వ తేదీల్లో ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ తెగల రాష్ట్ర కమిషన్ ఛైర్మన్ సొల్ల బొజ్జిరెడ్డి అనంతపురం జిల్లాలో పర్యటిస్తున్నారని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ తెగల రాష్ట్ర కమిషన్ ఛైర్మన్ తో పాటు 5 మంది సభ్యులు జిల్లాకు వస్తున్నారన్నారు. ఛైర్మన్ తో పాటు సభ్యులు 1. పి.వెంకటప్ప, 2. జి.సునీత, 3. కె.లక్ష్మీ, 4. కె.సాయిరాం, 5. కె.మల్లేశ్వరరావు జిల్లాకు వస్తున్నారని తెలిపారు. ఈనెల 8వ తేదీన రాత్రి షెడ్యూల్డ్ తెగల రాష్ట్ర కమిషన్ ఛైర్మన్, సభ్యులు అనంతపురములోని ఆర్&బి గెస్ట్ హౌస్కు చేరుకుని రాత్రికి బస చేస్తారు. ఈనెల 9వ తేదీన ఉదయం 08.30 నుండి ఉదయం 09.30 గంటల వరకు గిరిజన నాయకులు, గిరిజన సంఘాలు మరియు గిరిజనులతో అర్జీలను స్వీకరిస్తారు. ఉదయం 09.30 గంటలకు ఆర్&బి గెస్ట్ హౌస్ నుంచి బయలుదేరి 09:45 గంటలకు అనంతపురం నగరంలోని ఏకలవ్య విగ్రహం వద్దకు చేరుకుని, అక్కడ 10 గంటల వరకు ఏకలవ్య విగ్రహానికి పుష్పాంజలి ఘటించడం చేస్తారు. ఉదయం 10 గంటలకు అక్కడ నుంచి బయలుదేరి 10:45 గంటలకు పామిడి మండలం పాలెం తండా రోడ్డుకు చేరుకుంటారు. ఉదయం 10:45 గంటల నుంచి మధ్యాహ్నం 01:00 గంట వరకు పామిడి మండలం, పాలెం తాండా గిరిజన ప్రజలతో సంభాషణ మరియు సమావేశం నిర్వహిస్తారు. మధ్యాహ్నం 02:00 గంటలకు పామిడి మండలం, పాలెం తాండా నుంచి బయలుదేరి అనంతపురం కలెక్టరేట్ కు చేరుకుంటారు. అనంతపురం కలెక్టరేట్ లో మధ్యాహ్నం 02:30 గంటల నుంచి సాయంత్రం



05:00 గంటల వరకు జిల్లా కలెక్టర్, ఎస్.పిలతో పాటు జిల్లా స్థాయి అధికారులందరితో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. సాయంత్రం 05:00 గంటలకు కలెక్టరేట్ నుంచి బయలుదేరి అనంతపురము ఆర్&బి గెస్ట్ హౌస్కు చేరుకుంటారు.

# పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి





**-జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..**

**అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, సెప్టెంబర్ 07 :**
అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించగా.. ఇందులో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఆనంద్, రామ్మోహన్, మల్లికార్జున రెడ్డి, రమేష్ రెడ్డి, కిరణ్మయి, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 471 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించడం జరిగింది. అందులో రెవెన్యూ క్లినిక్ కు సంబంధించి 235 అర్జీలు, ఇతర అర్జీలు 236 రావడం జరిగింది. ఇందులో అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలకు వెంటనే పరిష్కారం చూపించాలని అధికారులకు అక్కడికక్కడే జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ లో వచ్చిన అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. నిర్ణీత గడువులోగా అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదన్నారు. అర్జీలను ఎలాంటి పెండింగ్ ఉంచడానికి వీలు లేదన్నారు. పెండింగ్ లో ఉన్న అర్జీలను కూడా వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ లో వచ్చిన అర్జీల పరిష్కారంపై ఆయా శాఖల జిల్లా అధికారులు కిందిస్థాయిలో నుంచి మానిటర్ చేయాలని ఆదేశించారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏలో 26 అర్జీలు ఉండగా, ఆయా శాఖల పరిధిలో పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏలో ఉన్న అర్జీలను పరిష్కరించాలన్నారు. ఎప్పటికప్పుడు కిందిస్థాయి అధికారులతో మానిటర్ చేస్తూ పెండింగ్ లేకుండా అర్జీలను పరిష్కరించాలన్నారు. ఐవిఆర్ఎస్ ఫీడ్బ్యాక్ కు సంబంధించి పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని, వ్యతిరేకతను తగ్గించాలని ఆదేశించారు. సమగ్ర శిక్ష, ఏపీఎస్ఆర్టీసీ, డిటిసి, తదితర శాఖల ఆధ్వర్యంలో సానుకూల ప్రజా దృక్పథం మరింత మెరుగుపడేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పిడిసిఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, డిటిసి వీర్రాజు, జిల్లా వ్యవసాయ అధికారి సాలురెడ్డి, డ్వామా పిడి సలీమ్ భాష, జడ్పి సిఈఓ విజయలక్ష్మి, డిపిఓ నాగరాజునాయుడు, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూకొఠారి, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్చంద్, ఏపిఎస్ఆర్టీసీ ఆర్ఎం శ్రీలక్ష్మి, ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, ఎన్టీఆర్ వైద్య సేవ కోఆర్డినేటర్ గంగాధర్ రెడ్డి, స్వర్ణ గ్రామం - స్వర్ణ వార్డు జిల్లా అధికారి జి.నాసరరెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి అయూబ్ ఖాన్, ఆర్ఐఓ వెంకట రమణ నాయక్, డిఎండబ్ల్యుఓ రామసుబ్బారెడ్డి, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ కె.శ్రీనివాసులు, మైన్స్ ఎడి ఆదినారాయణ, హెచ్.ఎల్.సి ఎస్ఈ సుధాకర్ రావు, సీపీఓ బాలాజీ నాయక్, పిఆర్ ఎస్ఈ సుబ్బారాయుడు, డిటిడబ్ల్యుఓ శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, సెక్షన్ సూపరింటెండెంట్లు యుగేశ్వరిదేవి, వసంతలత, రియాజుద్దీన్, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి



**-అందిన ప్రతి అర్జీని సకాలంలో పరిష్కరించాలి**

**- జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్**

**పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త,సెప్టెంబర్ ,07:**
ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీని బాధ్యతాయుతంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం పుట్టపర్తి రైల్వే స్టేషన్ సమీపంలోని రెవెన్యూ భవన్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (PGRS) కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల వినతులను జాయింట్ కలెక్టర్ స్వీకరించి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్



కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, వినతులను నిర్లక్ష్యం చేయకుండా సత్వరమే పరిశీలించి అర్హత మేరకు పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని, వాటి ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నేడు మొత్తం 323 అర్జీలు రాగా వాటిపై తగు చర్య తీసుకొని పరిష్కరించు నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు జాయింట్ కలెక్టర్ ఎండార్స్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కొండయ్య,ఎస్డిసి విజయ కుమారి, పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి లీడర్షిప్ కాంక్లేవ్‌లో పాల్గొన్న అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్

**అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 07 :**




టిడిపి కేంద్ర కార్యాలయంలో టిడిపి జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన లీడర్షిప్ కాంక్లేవ్‌లో అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. పార్టీ బలోపేతం, ప్రజా పాలన, ప్రభుత్వ సంక్షేమ--అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత సమర్థవంతంగా తీసుకెళ్లడం, రాబోయే కార్యక్రమాలను ఉద్దేశించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లు ప్రసంగించారు. ఈ లీడర్షిప్ కాంక్లేవ్‌లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, పొలిట్‌బ్యూరో సభ్యులు, జోనల్ ఇంచార్జ్‌లు, జిల్లా అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ గ్రంథాలయ చైర్మన్ గౌస్ మొహిద్దిన్ తల్లి గారి మృతిపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 07 :**



అనంతపురం జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్, నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘం జిల్లా అధ్యక్షులు గౌస్ మొహిద్దిన్ మాతృమూర్తి మృతి పట్ల అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గౌస్ మొహిద్దిన్ కి, వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.

## బాధితుల అర్జీలకు నిర్ణీత వ్యవధిలో పరిష్కారం చూపాలి ... పోలీస్ వ్యవస్థపై నమ్మకం పెరిగేలా అధికారులు పనిచేయాలి

**-ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 71 వినతుల స్వీకరణ : జిల్లా ఎస్పీ పి.జగదీష్ IPS**




**అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, సెప్టెంబర్ 07 :**
ప్రజా సమస్యల పరిష్కార వేదిక (PGRS) కు వచ్చే బాధితులకు చట్టపరిధిలో బాసటగా నిలిచి, త్వరితగతిన న్యాయం అందించాలని జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఐపీఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన పాల్గొని బాధితుల నుంచి నేరుగా అర్జీలు స్వీకరించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఎస్పీ మొత్తం 71 వినతులను స్వీకరించారు. భూవివాదాలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక మోసాలు మరియు శాంతిభద్రతలకు సంబంధించిన పలు అంశాలపై బాధితులు ఎస్పీకి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడూతూ... క్షేత్రస్థాయిలో బాధితులు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులు పారదర్శకంగా, జవాబుదారీతనంతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదునూ ఉపేక్షించకుండా, నిర్ణీత వ్యవధిలో విచారణ పూర్తిచేసి సమస్యలను పరిష్కరించాలని హెూలను ఆదేశించారు. బాధితులకు పోలీస్ వ్యవస్థపై ఉన్న నమ్మకాన్ని కాపాడేలా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.నాగభూషణం, మహిళా డీఎస్పీ శివప్రసాద్, ఇతర పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో పిటీషనర్లు, వారి సహాయకులకు ఉచితంగా భోజనం అందజేశారు.

## మహిళలు, పిల్లల రక్షణే పోలీసుల ధ్యేయం

**-జిల్లా వ్యాప్తంగా విస్తృత అవగాహన సదస్సులు**



**అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, సెప్టెంబర్ 07 :**
జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ IPS ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న సీఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది సోమవారం వివిధ గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామీణ మహిళలు, చిన్నారులతో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించి, పలు సామాజిక అంశాలపై చైతన్యం నింపారు. మహిళలు, పిల్లలపై జరుగుతున్న నేరాలు, బాల్యవివాహాల నిరోధక చట్టాలు, సైబర్ నేరాలు, రహదారి భద్రత, మాదకద్రవ్యాల (డ్రగ్స్) దుష్పరిణామాలపై ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. ఆపద సమయంలో మహిళలకు అండగా నిలిచే శక్తి (Sakthi) యాప్ వినియోగంపై ప్రదర్శన ఇచ్చారు.

**-అవగాహన సదస్సులోని ముఖ్య అంశాలు:**
అత్యవసర వేళల్లో 100 / 112: ఏదైనా ప్రమాదం లేదా ఆపద ఎదురైతే వెంటనే డయల్ 100 లేదా 112 సేవలను వినియోగించుకోవాలని సూచించారు. సైబర్ మోసాలపై 1930 : ఆన్‌లైన్ ఫ్రాడ్స్ లేదా సైబర్ నేరాల బారిన పడితే ఆలస్యం చేయకుండా వెంటనే 1930 జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. శక్తి యాప్ రక్షణ : ప్రతి మహిళ తమ ఫోన్లలో శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని, అత్యవసర సమయాల్లో ఎస్ఓఎస్ (SOS) బటన్ నొక్కితే పోలీసులు వెంటనే చేరుకుంటారని స్పష్టం చేశారు. సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తుల ఫోన్ కాల్స్, మెసేజ్‌లకు స్పందించవద్దని అధికారులు హెచ్చరించారు. బాల్యవివాహాలు చేయడం నేరమని, డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకు ప్రతిఒక్కరూ పోలీసులకు సహకరించాలని పిలుపునిచ్చారు.

